ఈనాడు అమరావతి

బుధవారం 23 ఆగస్టు 2017 | 20 పేజీలు



విజయవాడ నగరం నుంచి వెళ్లే బుడమేరు కాలువ ఇదే..!

ముంపు తప్పించే వారినే ముంచారు!

బుడమేరు నిర్వాసితులకు అయిదేళ్లుగా అందని పరిహారం

ఈనాడు, విజయవాడ

భూసేకరణ జరిగి దాదాపు అయిదేళ్లు అయింది. వారిభూముల్లో పంటలు పండించుకొనే సౌకర్యం లేదు. పనులు జరిగాయి. గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులు పూర్తయ్యాయి. పక్క గ్రామాల వారికి సంవత్సరాల కిందటే పరిహారం అందింది. కానీ వీరికి మాత్రం ఇంతవరకు అందలేదు. రేపు మాపు అంటూ కాలం గడిపారు. ఇదిగో అదిగో అంటూ వస్తున్నారు. అసలు విషయం ఏమిటో చెప్పరు. పరిహారం ఎందుకు ఇవ్వరో తేల్చరు. నిధులు కూడా మంజూరయ్యాయి. అధికారులు విచారణల పేరుతో నాన్చుతున్నారు. మరో వైపు భూములు కోల్పోయిన అన్నదాతలు అప్పుల పాలవుతున్నారు. ఉపాధి కోల్పోయి పరిహారం రాక దీన స్థితిలో ఉన్నారు. కార్యాలయాల చుట్టూతిరిగి తిరిగి వేశారు. ఇక ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నారు. తాము భూములు ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి ఎంతో లబ్ధి చేకూరందని అయినా తమ బాధలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఆడపిల్లల పెళ్లిల్లు చేయలేకపోతున్నామని కొందరు.. పెళ్లిల్లు చేసి కట్నంగా ఇచ్చిన భూములు కోల్పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. దాదాపు 174 మంది రైతులకు రూ. 26.92కోట్ల పరిహారం అందకుండా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ద్రవ్యోల్బణాన్ని, వడ్డీలను పరిగణలోకి తీసుకొంటే ప్రస్తుతం రెట్టింపు రావాల్సి ఉందని వారు డిమాండ్

(మిగతా 19లో)

బకాయిల వివరాలివీ..

గ్రామం	రైతులు	విస్తీర్ణం (ఎకరాల్లో)	పరిహారం (రూ.లలో)
పుట్టగుంట	67	82.80	16,73,91,667
ఒద్దుల మెరక	26	20.84	4,90,80,403
చీమర్తిపాడు	48	12.80	37,77,63,220
మోపర్రు	33	6.28	1,50,21,932
మొత్తం	174	127.82	26,92,61,222



విజయవాడ ఘంటసాల సంగీత కళాశాల ఆవరణలో జరిగిన జానపద ఉత్సవాలు ఆహూతులను అలరించాయి. ఈ సందర్భంగా శైలశ్రీ బృందం చేసిన నృత్యమిది.

మరిన్ని చిత్రాలు.. 20లో

భరోసా కల్పించని ఉపాధి

రెండు జిల్లాల్లో పేరుకుపోయిన బకాయిలు

రూ. 43.87 కోట్ల మేర ఆగిన చెల్లింపులు

రెండు నెలల నుంచి ఇబ్బంది పడుతున్న కూలీలు

ఈనాడు – అమరావతి

కూలీలకు పని కల్పించడం ద్వారా వారిలో భరోసా నింపాల్సిన ఉపాధి హామీ పథకం లక్ష్యానికి దూరంగా జరుగుతోంది. ఎర్రటి ఎండలో కష్టపడి పనిచేసినా సకాలంలో చేతికి అందక రాజధానిలోని రెండు జిల్లాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రావాల్సిన బకాయిలు నెలల తరబడి పేరుకుపోతుండడంతో కూలీల బతుకులు భారమయ్యాయి. తాము ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో గత రెండు నెలలుగా కూలీలకు చెల్లింపులు ఆగిపోయాయి. దీని వల్ల మొత్తం రూ. 43.87 కోట్ల వరకు వేతనాలు చెల్లించాల్సి ఉంది. కేంద్రప్రభుత్వం వద్ద వేతనాలకు సంబంధించి ఇంకా తుది (మిగతా 19లో)



ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలు

వాణిజ్య పన్నులశాఖ అధికారుల పరిస్థితి అన్ని ఉన్నా... అవస్థల చందంగా మారింది. బిల్లులు లేకుండా రవాణా జరుగుతున్న సరకుల్ని గుర్తించిన సందర్భాల్లో వాటిని నిల్వ చేసేందుకు సరైన గోదాములు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఏటా పన్నుల రూపేణా కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతున్నా గోదాముల ఏర్పాటుపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

సరకులకు భద్రత కరవు

న్యూస్‌టుడే, పట్నంబజారు(గుంటూరు)

గుంటూరులోని సి.టి.శాఖ కార్యాలయం పరిధిలో 16, విజయవాడలోని సి.టి.శాఖ కార్యాలయం పరిధిలో 17 సర్కిల్ కార్యాలయాలు ఉన్నాయి. వీటిలో నిత్యం అధికారులు తనిఖీలు నిర్వహించి రోజుకు 5 నుంచి 10 వరకు బిల్లులు లేకుండా రవాణా జరిగే లారీలను గుర్తిస్తుంటారు. స్వాధీనం చేసుకున్న సరకులను ఎక్కడ భద్రపర్చాలో తెలియక సతమతమవుతున్నారు. జీఎస్టీ అమలులోకి వచ్చిన నాటి నుంచి వాణిజ్యపన్నులశాఖ అధికారులు వాహనాల తనిఖీలు (వెహికల్ చెకింగ్) ముమ్మరం చేశారు. ప్రతినిత్యం సీటీవో, ఏసీటీవో, డీసీటీవో స్థాయి అధికారులు ప్రతినిత్యం జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహిస్తూ బిల్లులు లేని సరుకల్ని గుర్తిస్తున్నారు. వీరికి సరకుల నిల్వ సమస్య తలనొప్పిగా మారింది.



గుంటూరు జిన్నా టవర్ సెంటర్‌లోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం

బిల్లులు లేవని పట్టుకుంటే కొత్త చిక్కులు

సరకులు ఎక్కడ నిల్వ చేయాలో తెలియక మల్లగుల్లాలు

వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు కష్టాలు

గుంటూరు, విజయవాడ నగరాల్లో ఇదీ పరిస్థితి

ఆదాయం ఉన్నా... గోదాముల ఏర్పాట్లు లేవు...

గత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు-1 డివిజన్ పరిధిలో పన్నులు, ఫెనాల్టీలు, వాహనాల తనిఖీలు, పాతబకాయిల వసూళ్ల రూపేణా వాణిజ్య పన్నులశాఖకు రూ.118కోట్లు ఆదాయం సమకూరింది. అలాగే గుంటూరు-2 డివిజన్ పరిధిలో రూ.106.19కోట్లు వసూలైంది. విజయవాడలోని సి.టి.శాఖ కార్యాలయానికి రూ.128కోట్లు ఆదాయం జమ అయ్యింది. ఇంత పెద్ద మొత్తాల్లో ఆదాయం సమకూరినా సరకుల నిల్వలకు సరైన గోదాముల ఏర్పాటుపై ఆశాఖ ఉన్నతాధికారులు మెతకవైఖరి ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బిల్లులు లేకుండా రవాణా జరుగుతున్న సరకుల్ని గుర్తించిన సందర్భాల్లో అధికారులు వాటిని ఎక్కడ నిల్వ ఉంచాలో తెలియక సరకు దారుని నుంచి అందినకాడికి సి ఫీజులు, ఫెనాల్టీలు వసూలు చేసి చేతులు దులుపేసుకుంటున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయానికి ఏటా పెద్ద మొత్తాల్లో గండి పడుతోంది.

రోడ్లపైనే సర్దుబాట్లు...

గతంలో సి.టి.శాఖ అధికారులు వాహనాల తనిఖీల సందర్భాల్లో పట్టుబడ్డ బిల్లులు లేని సరకుల్ని మిర్చియార్డు సమీపంలోని గోదాముల్లో నిల్వ ఉంచేవారు. ఈ విధానం వల్ల గోదాముల అద్దెలు చెల్లించలేక తమ ప్రయత్నానికి తెరదించారు. అప్పటి నుంచి కొందరు అధికారులు ఈ తరహా సరకుల్ని గుర్తించిన సందర్భాల్లో అప్పటికప్పుడు రోడ్లపైనే సరకు తాలూకు లారీలను నిలుపుదల చేసి అక్కడికక్కడే జరిమానాలు వసూలు చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో సరకుదారుడు ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చేందుకు రోజులు తరబడి ఉండాల్సి వస్తోంది. దీంతో అధికారులు సంబంధిత సరకుల్ని పార్శిల్ సర్వీసుల్లో భద్రపరుస్తున్నారు. అక్కడ భద్రపరచిన సరకులు తగులబడినా, సరుకుల్లో తరుగు వచ్చిన తామే బాధ్యత వహించాల్సి వస్తోందని కొందరు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీతో ప్రస్తుతం చెక్‌పోస్టులు తొలగించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. దీంతో ప్రతినిత్యం సీటీవో, ఏసీటీవో, డీసీటీవో స్థాయి అధికారులు వాహనాల తనిఖీలు చేస్తున్నారు.

భయాందోళనల మధ్య విధులు...

ఇటీవల నర్సరావుపేట నుంచి పల్నాడుకు బిల్లులు లేకుండా కారులో వెళ్తున్న 1.3 కోట్ల విలువైన బంగారాన్ని సి.టి.శాఖ అధికారులు గుర్తించారు. వినుకొండకు చెందిన ఒక అధికారి ఆ బంగారాన్ని భద్రత కోసం తన ఇంటిలో ఉంచారు. విషయం ఉన్నతాధికారులకు తెలిసి మందలించటంతో సదరు అధికారి ఆ బంగారాన్ని బ్యాంకు లాకర్‌లో భద్రపరిచారు. కొద్దిరోజుల తరువాత సదరు బంగారపు వ్యాపారి నుంచి అధికారులు రూ.12లక్షలు జరిమానా వసూలు చేశారు.

బాణసంచా, పురుగు మందులు, హార్డ్‌వేర్ తదితర సరకుల్ని పట్టుకున్న సందర్భాల్లో అధికారులు పడే బాధలు అన్నీఇన్నీ కావు. కొందరు అధికారులు సంబంధిత సరకుల లోడ్ లారీలను జిన్నాటవర్ సెంటర్‌లోని వాణిజ్య పన్నులశాఖ కార్యాలయం ఎదుట నిలుపుదల చేసి కొద్ది రోజుల తరువాత సరుకుదారుని నుంచి జరిమానాలు వసూలు చేస్తున్నారు. మరికొందరు వ్యాపారులు ఒక అడుగు ముందుకేసి జరిమానా చెల్లించకుండా కాలం గడుపుతున్నారు. దీంతో సంబంధిత సరకు ఎక్కడ పాడవుతుందోనని అధికారులు వారిని పిలిపించి నామమాత్రపు పెనాల్టీలు వసూలు చేసి మిన్నకుంటున్నారు. ఇప్పటికైనా వాణిజ్యపన్నులశాఖ ఉన్నతాధికారులు స్పందించి బిల్లులు లేకుండా రవాణా జరిగే సరకుల్ని భద్రపర్చేందుకు గోదాముల్ని నిర్మిస్తే ఆ శాఖకు మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉంది. అధికారులు ఈ విషయంపై ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

ఎన్టీఆర్ బస్టాండులో బ్రెయిలీ ప్రచార బోర్డులు

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: ఏఎన్‌యూ ఆర్కిటెక్చర్ రెండో సంవత్సరం విద్యార్థులు మహేష్, లక్ష్మీనారాయణ, చైతన్య, సూర్య, ప్రదీప్ తదితరులు బ్రెయిలీ లిపిలో అంధ ప్రయాణికుల కోసం రూపొందించిన ప్రచార బోర్డులను మంగళవారం ఎన్టీఆర్ బస్టాండ్‌లోని పలు ప్రధాన పాయింట్లలో ఏర్పాటు చేశారు. విద్యార్థుల కృషిని గుంటూరు ఆర్ఎం శ్రీహరి అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం మంచి ఆలోచనలతో వచ్చే విద్యార్థులను స్వాగతిస్తామని ఆయన పేర్కొన్నారు. ఏ ప్లాట్‌ఫాంపై ఏయే బస్సుల రాకపోకల తదితర వివరాలు నమోదు చేయడం వల్ల అంధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సహాయ సీటీఎంలు వాణిశ్రీ, వెంకటేశ్వరరావు, గుంటూరు-1 డీఎం మల్లిఖార్జునరెడ్డి, ఏటీఎంలు సుబ్బారావు, రమేష్‌బాబు (కార్గో)లు పాల్గొన్నారు.


బ్రెయిలీ లిపిలో అతికించిన ప్రచార బోర్డు వద్ద ఆర్ఎం శ్రీహరి, విద్యార్థులు

మరో 19 కోట్ల మొక్కలు నాటాలి

వర్షాకాలం ముగిసేలోగా చర్యలు

అటవీశాఖ అధికారులకు ప్రధాన కార్యదర్శి ఆదేశం

ఈనాడు అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా వనం-మనం కార్యక్రమం కింద ఈ ఏడాది 25 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇంతవరకు ఆరు కోట్ల మొక్కలు మాత్రమే నాటామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ తెలిపారు. వర్షాకాలం ముగిసేలోగా మిగతా 19 కోట్ల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అటవీ, పర్యావరణశాఖ అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటి వదిలేయడమే కాకుండా అవి పెరిగి పెద్దయ్యేవరకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని, ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేయాలని సూచించారు. కేంద్రం రాష్ట్రంలోని రాజమహేంద్రవరం, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విజయవాడల్లో నగర వనాలు మంజూరు చేసిందని.. ఇప్పటికే రాజమహేంద్రవరం, కర్నూలుల్లో వాటిని ప్రారంభించి మెరుగ్గా నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగతా మూడు నగర వనాలు త్వరలో ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయని తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా నగర వనాల ఏర్పాటుకు స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు చెత్త కాగితాలు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు సేకరించే వారికి తగిన ప్రోత్సాహకాలిచ్చే అంశాన్ని పరిశీలించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు సూచించారు. తమ శాఖలో 50 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీని వల్ల పర్యవేక్షణకు ఇబ్బందవుతోందని, వెంటనే ఖాళీలు భర్తీ చేయాల్సి ఉందని అటవీ పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శి అనంతరాము కోరారు.

పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలేవీ?: పాఠశాలల్లో ఇప్పటికీ పూర్తి స్థాయిలో మరుగుదొడ్లను నిర్మించకపోవడం, పూర్తయిన చోట నిర్వహణ సరిగా లేకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ విద్యాశాఖ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సేవా దృక్పథం ఉన్న స్వచ్ఛంద సంస్థలకు వాటి నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని సూచించారు. ఆ శాఖ అధికారులతో సమీక్షలో ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాలు పాటించని ఎయిడెడ్ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్యలపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇటీవలి చాపరాయి సంఘటనను ఆయన ఉటంకిస్తూ ఇలాంటిది ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గులాబీ రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు

ఆచార్య ఎన్.జి రంగా వర్సిటీ ఉపకులపతి దామోదరనాయుడు

లక్ష్మీపురం(గుంటూరు), న్యూస్‌టుడే: పత్తిలో కాయ తొలిచే గులాబీ రంగు పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి దామోదరనాయుడు సూచించారు. గుంటూరు లక్ష్మీపురంలోని కాటన్ అసోసియేషన్ హాలులో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు కేంద్రీయ పరిశోధనా సంస్థ నాగపూర్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా పత్తిలో గులాబీ రంగు యాజమాన్యంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పత్తి పరిశోధన శాస్త్రవేత్తలు ఈ సమావేశానికి హాజరై సలహాలు, సూచనలు అందజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా గులాబీ రంగు పురుగు గురించి రైతుల్లో అవగాహన కల్పించాలని నిర్ణయించామని దామోదరనాయుడు తెలిపారు. ఈ పురుగు ఉనికిపై పంట కాలంలో ప్రతి వారం రైతులకు సంక్షిప్త సందేశాలు అందజేసి చైతన్యం తీసుకువస్తామని వివరించారు. పత్తి పంట దగ్గరలో బెండ, తుత్తుర బెండ వంటి కలుపు లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి రైతులు గులాబీ రంగు పురుగు బారిన పడి నష్టపోకుండా పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గతేడాది కంటే ఈ ఏడాది పత్తి పంట విస్తీర్ణం పెరిగిందన్నారు. గతేడాది నాలుగు లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పత్తి పంట సాగు చేయగా, ఈ ఏడాది ఆరు లక్షల హెక్టార్లలో సాగు చేశారని తెలిపారు. తక్కువ కాలపరిమితి రకాలను ఎంచుకుని సకాలంలో విత్తుకోవాలని సూచించారు. బి.టి పత్తి చుట్టూ అయిదు వరుసల్లో నాన్ బి.టి పత్తి విత్తనాలను విధిగా విత్తుకోవాలన్నారు. విత్తిన 45 రోజుల నుంచి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించేందుకు ఎకరానికి 4 నుంచి 8 లింగార్షక బుట్టలను అమర్చి బుట్టల్లో వరుసగా మూడు రోజులు 8 తల్లి రెక్కల పురుగులు పడేలా చూడాలన్నారు. చేనులో 10 శాతం గుడ్డి పూలు, 10 పురుగు ఆశించిన కాయలు గమనిస్తే.. వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గులాబీ రంగు పురుగు ఆశించిన గుడ్డిపూలు, రాలినపూత, పిందెలను ఎప్పటికప్పుడు ఏరివేసి సమూలంగా నాశనం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పత్తి పరిశోధన శాస్త్రవేత్తలు సూచనలు అందజేశారు. ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎన్.వి.వి.నాయుడు అధ్యక్షత వహించిన అగ్రికల్చర్ డీన్ డాక్టర్ రమేష్‌బాబు, ప్రాజెక్ట్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హెచ్ ప్రకాష్, వ్యవసాయశాఖ జెడీ శ్రీధర్, పత్తి శాస్త్రవేత్తలు డాక్టర్ సుదర్శన్, దుర్గాప్రసాద్ పత్తి పైరు పరిస్థితిని, గులాబి రంగు పురుగు జీవిత చక్రం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో లాం పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పత్తిలో గులాబి రంగు కాయ తొలుచు పురుగుకు సంబంధించిన అవగాహన నిమిత్తం ప్రచురించిన పుస్తకాలను ఆవిష్కరించిన ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ వి.దామోదరనాయుడు

గ్రామీణ ఆరోగ్య కేంద్రాలతో
భావి వైద్యులకు వృత్తి నైపుణ్యం పెంపు

భవనాలు ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా


ఫార్మసీ రిసెర్చ్, సర్జింగ్ లేబొరేటరీ భవనానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి జేపీనడ్డా, చిత్రంలో రాష్ట్రమంత్రి కామినేని, కళాశాల యాజమాన్యం


కేంద్ర మంత్రి జేపీనడ్డాను సత్కరిస్తున్న హిందూ ఫార్మసీ కళాశాల యాజమాన్యం

జిల్లాపరిషత్తు(గుంటూరు), తాడికొండ, న్యూస్‌టుడే: గ్రామీణ వైద్య ఆరోగ్య కేంద్రాలతో భావి వైద్యులకు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునే అవకాశముంటుందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. తాడికొండలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో రూ.4 కోట్లతో నిర్మించిన అదనపు భవనంతో పాటు లెక్చర్ గ్యాలరీ, పురుష, మహిళా వైద్య విద్యార్థుల వసతి గృహాలు, వైద్యుల నివాస గృహాలను కేంద్ర మంత్రి మంగళవారం ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు ఆర్‌హెచ్‌సీలో శిక్షణ పొందటం ద్వారా క్షేత్ర స్థాయి అనుభవం పొందుతారన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ 60 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు వైద్య సేవలు అందించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చర్చించామని వివరించారు. నీట్ పరీక్షల్లో రాష్ట్ర విద్యార్థులకు న్యాయం చేసేందుకు ఆర్టికల్ 371(డి) అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. ప్రాతిమా వైద్య కళాశాల విద్యార్థులు కోర్సును కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను కేంద్ర మంత్రి జేపీ నడ్డా దృష్టికి తీసుకెళ్లామని, విషయం కోర్టు పరిధిలో ఉన్నందున ముందుకెళ్లలేని పరిస్థితి నెలకొందని వివరించారు.

దేశంలో అవినీతి నిర్మూలనే మోదీ లక్ష్యం

అరండల్‌పేట, న్యూస్‌టుడే: దేశాన్ని అవినీతి రహిత దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని మోదీ, భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఉన్నారని, వారి సంకల్పానికి దేశంలోని యువత నడుం బిగించి ముందుకు రావాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. గుంటూరు అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో భాజపా అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో 'సంకల్పసిద్ధి-నవభారత నిర్మాణం' కార్యక్రమం మంగళవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీలు విష్ణుకుమార్‌రాజు, ఆకుల సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ సంకల్పసిద్ధి-నవభారత నిర్మాణం ద్వారా మోదీ నూతన ఆలోచన విధానాలను అవలంబిస్తున్నారని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన భాజపా అర్బన్ జిల్లా అధ్యక్షుడు అమ్మిశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ 2019 నాటికి రాష్ట్రంలో భాజపా పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీశ్రేణులు పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డాను భాజపా నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ వైద్యసేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఆర్.లక్ష్మీపతి, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి రంగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.శ్యాంకిషోర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు గ్రామాల్లో పనిచేయాలి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా సూచించారు. గుంటూరు వైద్య కళాశాలలో మంగళవారం సాయంత్రం వైద్యులు, విద్యార్థులతో ఇంటరాక్షన్ సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి నడ్డా మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో వైద్య సేవలు శరవేగంగా పెరుగుతున్న విషయాన్ని విస్మరించరాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం అందించడానికి వైద్యుల కొరత ఉన్న చోట పారామెడికల్ సిబ్బందిని వినియోగించుకోవాలనే ఆలోచన ఉందన్నారు. దీనికి వైద్యులు కూడా మద్దతివ్వాలన్నారు. 90 శాతం సాధారణ రోగాల చికిత్సకు అవసరమయ్యే జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్యులు రోగుల సమస్యలను సావధానంగా వినాలన్నారు. వారు ఏ జబ్బుతో, ఏ పరిస్థితిలో వచ్చారో తెలుసుకోవాలన్నారు. విశాఖపట్నంలో ప్రభుత్వ దంత వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని శాసనసభ్యుడు విష్ణుకుమార్‌రాజు కోరారు. గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు మాట్లాడుతూ ఇక్కడ చదివి ఉత్తర అమెరికాలో స్థిరపడిన వైద్యులు తమ మాతృ సంస్థ అభివృద్ధికి అందిస్తున్న సహకారం మరవలేనిదన్నారు. డీఎంఈ సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంతో 250 పీజీ సీట్లు, 800 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా వచ్చాయన్నారు. అదేవిధంగా కర్నూలులో రూ.120 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు కానుందన్నారు. విజయవాడ, అనంతపురం ఆసుపత్రుల్లో పీజీ సీట్లు పెంచేందుకు భవనాల నిర్మాణానికి, పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరయ్యాయన్నారు. డీఎంఈ(అకడమిక్) బాబ్జీ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ ఆర్డీ అనూరాధ, సూపరింటెండెంట్ రాజునాయుడు, పలువురు బోధనానిపుణులు, విద్యార్థి వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

పీజీ సీట్లు కేటాయించాలి

గుంటూరు వైద్య కళాశాలలో గత ఏడాది పీజీ సీట్లు పెంచేందుకు పెట్టుకున్న దరఖాస్తును భారత వైద్య మండలి తిరస్కరించిందని ప్రధాన ఆచార్యులు సుబ్బారావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వైరాలజీ లాబ్, స్కిల్‌లాబ్, సెంట్రల్ రీసెర్చిలాబ్, అత్యవసర వైద్య విభాగం ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినందున అనుమతి మంజూరు చేయాలని విజ్ఞాపన పత్రం అందజేశారు. ప్రాంతీయ కంటి వైద్యశాలను ఏర్పాటు చేసేందుకు సాయం అందించాలని ఆ విభాగాధిపతి పరిణికుమార్ విజ్ఞాపన పత్రం అందజేశారు. సూపర్‌స్పెషాలిటీ కోర్సుల్లో ప్రవేశానికి ఉన్న అడ్డంకులను తొలగించాలని విద్యార్థి వైద్యులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సీట్లు పొందేందుకు ఈ రెండు రాష్ట్రాల విద్యార్థులకే అర్హత ఉంటుందన్నారు. వైద్యుల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం హౌస్‌సర్జన్ల ప్రతినిధి మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులు అర్హత సాధించేవిధంగా నీట్ ప్రవేశ పరీక్ష ఉండాలన్నారు. ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వైద్యులందరికీ ఒకే రకమైన జీత, భత్యాలుండాలన్నారు. చిన్నపిల్లల విభాగం అధిపతి రాజు మాట్లాడుతూ ఎంబీబీఎస్ పాఠ్యాంశాలు అన్ని రాష్ట్రాల్లోనూ ఒకే విధంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రాలను పెంచాలన్నారు.

యువతే ఉద్యోగాలు సృష్టించాలి

జాతీయ ఇన్నోవేషన్ సదస్సులో వక్తలు


సదస్సులో మాట్లాడుతున్న ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో వి.వల్లీకుమారి

విజయవాడ: దేశంలో ఎక్కువ మంది యువత మంచి ఉద్యోగాలు సంపాదిస్తే చాలు అనుకుంటారని, కానీ వారంతా ఉద్యోగాలు సృష్టించేస్థాయికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఈవో కె.వి.సత్యనారాయణ తెలిపారు. పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో యూజీసీ స్టార్టప్ ఇండియా స్క్విడ్, పీబీ సిద్ధార్థ కళాశాలు సంయుక్తంగా రెండు రోజులు నిర్వహించే జాతీయ ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ సదస్సును ఆయన ప్రారంభించారు. భారతదేశ యువతలో నైపుణ్యం కొరవడుతోందని, వివిధ దేశాల యువత నైపుణ్యతా శాతంతో పోలిస్తే ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆర్థికాభివృద్ధిలో దేశం ఏడో స్థానంలో ఉండగా, రాష్ట్రం 12వ స్థానంలో ఉందన్నారు. కానీ ఉద్యోగాభివృద్ధిలో కేవలం రెండు శాతానికే పరిమితమవ్వడం బాధాకరం పేర్కొన్నారు. భారతదేశ యువతలో 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు యువతలో 30 శాతం మందికి ఉద్యోగంతో పాటు, నైపుణ్యత కొరవడిందన్నారు. నైపుణ్యాభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోల్చితే దక్షిణ కొరియా 98 శాతం, జపాన్ 80, అమెరికా 52 కలిగి ఉండగా.. భారతదేశంలో రెండు శాతం మాత్రమే ఉందని.. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి విఘాతం కల్పించే విషయం అని తెలిపారు. దీనికి ప్రధానంగా యువతలో నాయకత్వ లక్షణాలు లోపించడం, నిర్వహణ నైపుణ్యం లేకపోవడం, భావప్రకటన నైపుణ్యం కొరవడటమేనని సూచించారు. ఐబీఎం, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలు చేసిన సర్వే ప్రకారం మేక్ఇన్ ఇండియా పిలుపుతో దేశంలో ప్రారంభించిన అంకుర పరిశ్రమల్లో 90 శాతం విఫలమవుతున్నాయని చెప్పారు. దీనికి ప్రధాన కారణం పాతవాటికి అనుసంధానంగా వచ్చిన ఆలోచనలు కావడమే అన్నారు. యువత వినూత్నంగా ఆలోచన చేస్తేనే నవకల్పనకు అవకాశం ఉంటుందని విద్యార్థులకు వివరించారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో వి.వల్లీకుమారి మాట్లాడుతూ యువతలో వందల కొద్దీ ఆలోచనలు వచ్చినప్పటికీ వాటిలో అతి తక్కువ సంఖ్యలో మాత్రమే నూతన ఆవిష్కరణలకు అవకాశం లభించడం లేదన్నారు. ఏపీ ఎన్నార్టీ సలహాదారు వేమూరు రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో ఐదు బిలియన్ల మంది ఆవిష్కరణలకు బదులుగా అనుకరణకు మక్కువ చూపుతున్నారన్నారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ మేకా రమేష్, కళాశాల డీన్, సదస్సు కన్వీనర్ రాజేష్ సి జంపాల, డైరెక్టర్ వేమూరి బాబూరావు, స్టార్టప్ స్క్విడ్ ప్రతినిధులు శీలం శ్రీకృష్ణ, ప్రెస్ అండ్‌మీడియా ఇన్‌ఛార్జి రహమాన్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేళంగిణి ప్రత్యేక రైళ్లలో బెర్తులు ఖాళీ



రైల్వేస్టేషన్ (విజయవాడ) న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేళంగిణి వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఏర్పాటు చేసి ప్రత్యేక రైళ్లలో బెర్తులు ఖాళీగా ఉన్నాయని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైలు నెంబరు 07061 కాకినాడ పోర్ట్ నుంచి వేళాంగిణి వెళ్లే రైల్లో థర్డ్ ఏసీలో 41 బెర్తులు, స్లీపర్‌లో 127(సెప్టెంబరు 5వ తేదీ).

రైలు నెంబరు 07413 వేళాంగిణి విజయవాడ ప్రత్యేక రైల్లో థర్డ్ ఏసీలో 75 బెర్తులు, స్లీపర్‌లో 689 బెర్తులు (సెప్టెంబరు 6వ తేదీ).

రైలు నెంబరు 07412 విజయవాడ వేళాంగిణి ఎక్స్‌ప్రెస్‌లో థర్డ్ ఏసీలో 98 బెర్తులు, స్లీపర్‌లో 779 బెర్తులు (సెప్టెంబరు 8వ తేదీ).

రైలు నెంబరు 07062 వేళాంగిణి కాకినాడ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌లో థర్డ్ ఏసీలో 39 బెర్తులు, స్లీపర్‌లో 162 బెర్తులు (సెప్టెంబరు 9వ తేదీ). ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

పులిచింతలలో 3.70 టీఎంసీల నీరు నిల్వ

అచ్చంపేట, న్యూస్‌టుడే: పులిచింతల ప్రాజెక్టులో మంగళవారం 3.70 టీ.ఎం.సీల నీరు నిల్వ ఉన్నట్లు ఏఈఈ రాజశేఖర్ తెలిపారు. దిగువకు ప్రకాశం బ్యారేజీకి, విద్యుత్తు ఉత్పత్తికి నీరు విడుదల చేయలేదన్నారు. ఎగువ నాగార్జునసాగర్ పరివాహక ప్రాంతం నుంచి నీటి ప్రవాహం లేదన్నారు.

భవన నిర్మాణాలపై అవగాహన అవసరం


ప్రసంగిస్తున్న సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ షణ్మోహన్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: సచివాలయం, హెచ్‌వోడీ భవన నిర్మాణాలపై అన్ని విభాగాలకు సమగ్ర అవగాహన అవసరం అని ఏపీసీఆర్‌డీఏ అదనపు కమిషనర్ షణ్మోహన్ అన్నారు. విజయవాడ సీఆర్‌డీఏ కార్యాలయంలో అమరావతి రాజధాని గవర్నమెంట్ కాంప్లెక్సు మాస్టరు ప్లాన్‌లో భాగమైన సచివాలయం, హెచ్‌వోడీలకు అవసరమైన భవన నిర్మాణాలపై కార్యశాలను మంగళవారం నిర్వహించారు. ఇందులో 31 విభాగాలకు చెందిన అధికారులు, 98 హెచ్‌వోడీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనరు షణ్మోహన్ మాట్లాడుతూ జీఏడీ నుంచి ఆయా విభాగాల అవసరాలను ఎన్ని భవనాలు అవసరం అవుతాయి. ఎన్ని ఫ్లోర్లలో నిర్మాణాలు చేయాలన్న అంశాలపై చర్చించారు. 30 లక్షల చదరపు అడుగుల నిర్మాణాల తుది డిజైన్లను కార్యశాలలో చర్చించిన అంశాల ఆధారంగా రూపొందిస్తారని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో నార్మన్ ఫాస్టర్ ఫ్లస్ పార్టనర్స్ ప్రతినిధులు, మాస్టర్ ఆర్కిటెక్ లోకల్ కొలబరేటింగ్ ఆర్కిటెక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

మలుపు వద్ద ఇనుప సూచికను ఢీకొన్న ద్విచక్ర వాహనం





మృతులు ఆదినారాయణ, అనిల్ (పాత చిత్రాలు)



ప్రమాదానికి గురై కందకంలో పడిపోయిన ద్విచక్ర వాహనం

అచ్చంపేట, న్యూస్‌టుడే: ప్రమాదకర మలుపు వద్ద ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలైన సంఘటన అచ్చంపేట -వేల్పూరు మధ్య రహదారిపై మంగళవారం చోటుచేసుకొంది. పోలీసుల కథనం ప్రకారం.. అచ్చంపేట లోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల జూనియర్ కళాశాలలో బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెంకు చెందిన చందా ఆదినారాయణ (18), మల్లాబత్తిన అనిల్(17)లు మంగళవారం మధ్యాహ్నం అచ్చంపేట నుంచి ద్విచక్రవాహనంపై సత్తెనపల్లి వైపు బయలుదేరారు. అచ్చంపేట పొలిమేరలు దాటిన తర్వాత 25/8కిలోమీటరు వద్ద ప్రమాదకర మలుపు ఉంది. ఆ మలుపు సమీపంలో ద్విచక్రవాహనం ప్రమాదసూచిక ఇనుప కడ్డీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులు బలమైన గాయాలతో పక్కనే ఉన్న కందకంలో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్ర వాహనం సమీపంలో కందకంలోనే పడిపోయింది. సమీపంలోని వారు తొలుత ద్విచక్రవాహనం కందకంలో పడి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అనిల్ వద్ద ఉన్న చరవాణి ప్రమాద స్థలంలో పడిపోయింది. దీని ఆధారంగా పోలీసులు విద్యార్థుల వివరాలు సేకరించారు. ఇద్దరు స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారని చందా ఆదినారాయణ బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెం, మల్లాబత్తిన అనిల్ బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. ఆదినారాయణ నిన్నటి నుంచి సెలవులో ఉన్నారని మరో విద్యార్థి మల్లాబత్తుని అనిల్ కళాశాల నుంచి మధ్యాహ్నం బయటకు వచ్చి ఉంటాడని కళాశాల అధ్యాపకులు చెబుతున్నారు. సెలవులో వెళ్లిన ఆదినారాయణ అనిల్‌ను కళాశాల నుంచి పిలుచుకొని ద్విచక్రవాహనంపై తీసుకొనివెళ్లి ఉంటాడని భావిస్తున్నారు. సత్తెనపల్లి గ్రామీణ సీఐ బి.కోటేశ్వరరావు, ఏఎస్సై మంత్రునాయక్, జడ్పీటీసీ సభ్యులు ఎన్.వెంకటేశ్వర్లు, తహసీల్దారు ఎ.సాంబశివరావు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రవీంద్రబాబు గుంటూరులో సమావేశానికి వెళ్లగా వైస్‌ప్రిన్సిపల్ సంపత్, ఉపాధ్యాయులు విద్యార్థులు సంఘటనా స్థలంలో మృతులను గుర్తించారు. జూనియర్ కళాశాలలో విషాదం చోటుచేసుకొంది. ఇన్‌ఛార్జి వీఆర్వో బి.పుల్లయ్య మృతుల వివరాలు నమోదు చేసుకొన్నారు.

మంగళగిరిలో వృద్ధుడిపై కత్తితో దాడి



కత్తి పోటుకు గురైన నాగిరెడ్డి

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మంగళవారం ఒక వృద్ధుడు కత్తిపోటుకు గురయ్యాడు. విజయవాడకు చెందిన 62 ఏళ్ల వయస్సు ఉన్న వణుకూరి నాగిరెడ్డి సీతానగరంలోని పి.డబ్ల్యు.డి. వర్క్ షాపులో ఏఇగా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. మంగళవారం మధ్యాహ్నం మంగళగిరి కోర్టుకు వచ్చి తిరిగి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి నాగిరెడ్డి మెడపై కత్తితో గాయపరచి పారిపోయాడు. తనపై కత్తితో ఎందుకు దాడి చేశారో తెలియదని చెప్పారు. పొడిచింది ఎవరో కూడా తెలియదని చెప్పారు. రక్తం కారుతున్న నాగిరెడ్డికి పోలీసులు 108 అంబులెన్స్ సిబ్బందితో ప్రాథమిక చికిత్స చేయించి అదనపు చికిత్స కోసం ఎన్.ఆర్.ఐ. మెడికల్ ఆస్పత్రికి తరలించారు. నిందితుడి కోసం గాలించినా ఫలితం లేకపోయింది. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూగర్భ విద్యుత్తు కేబుల్‌పై పలుగుదెబ్బ

వినాయకచవితి లైటింగ్ కోసం తవ్వుతుండగా ప్రమాదం
మహిళకు తీవ్ర గాయాలు



గాయపడ్డ సామ్రాజ్యం

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: సూర్యారావుపేట నక్కలరోడ్డులో వినాయకచవితి పందిరి లైటింగ్ వేసేందుకు గోతులు తవ్వుకుండా ప్రమాదం సంభవించింది. భూగర్భంలో ఉన్న విద్యుత్తు కేబుల్‌పై పలుగు దెబ్బ పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి దారిన వెళుతున్న మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన కారణంగా సూర్యారావుపేట నక్కలరోడ్డులో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. అగ్నిమాపక వాహనం హుటాహుటీన ఘటనాస్థలానికి చేరుకుంది. గాయపడ్డ మహిళను గవర్నర్‌పేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

జగ్గయ్యపేటకు చెందిన కంది సామ్రాజ్యం మంగళవారం ఉదయం విజయవాడకు వచ్చారు. సూర్యారావుపేటలోని నక్కలరోడ్డులో నడిచి వెళుతున్నారు. అదే సమయంలో వినాయకచవితి పందిరి నిమిత్తం కొంత మంది కూలీలు గోతులు తవ్వుతున్నారు. ఈ క్రమంలో ఒక దంత వైద్యశాల ఎదురుగా రోడ్డు పక్కన గొయ్యి తవ్వేందుకు పలుగు దెబ్బ వేశారు. అయితే అక్కడే భూమిలో విద్యుత్తు కేబుల్ వెళుతోంది. పలుగు సరాసరి విద్యుత్తు కేబుల్‌కు తగలటంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి మంటలు రేగాయి. పక్కనే నడిచి వెళుతున్న సామ్రాజ్యం చీరకు నిప్పంటుంది. ఆమె మోకాలు, నడుం, చేతులకు కాలిన గాయాలయ్యాయి. ప్రధానమైన రహదారిపై ఈ సంఘటన జరగటంతో ఒక్కసారిగా అక్కడ గందరగోళం నెలకొంది. ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ లోగా కంట్రోల్‌రూంకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం వెళ్లటంతో వారు హుటాహుటీన అక్కడకు వచ్చారు. ట్రాఫిక్‌ను నియంత్రించారు. గాయపడ్డ మహిళను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న విద్యుత్తు అధికారులు హుటాహుటీన అక్కడకు విచ్చేశారు. విద్యుత్తు టౌన్ డీఈ మురళీమోహన్ అక్కడకు వచ్చి జరిగిన సంఘటనను పరిశీలించారు. భూగర్భంలో ఉన్న కేబుల్‌కు పలుగుదెబ్బ తగలటంతో ఈ సంఘటన జరిగిందని 'న్యూస్‌టుడే'కు తెలిపారు. సూర్యారావుపేట పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు.

నెయ్యి తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

100లీటర్ల పామాయిల్ కలిపిన కల్తీ నెయ్యి స్వాధీనం
అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఇద్దరి అరెస్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న కల్తీనెయ్యి డబ్బాలు

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : నెయ్యి తయారీ కేంద్రంపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా నెయ్యి తయారీ చేయడమే కాకుండా, కల్తీ నెయ్యి తయారు చేస్తున్నట్లు గుర్తించారు. నెయ్యిని స్వాధీనం చేసుకోవడంతో ఇందుకు కారణమైన ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. న్యూరాజరాజేశ్వరిపేటలో లక్ష్మీ ఘీ పేరిట కొలుసు సుబ్రహ్మణ్యం(23), గొరిపర్తి శ్రీనివాసరావు(34)లు సంయుక్తంగా కలిసి నెయ్యి కేంద్రం నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రంలో కల్తీ నెయ్యి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సైలు నరేష్‌కుమార్, రామకృష్ణ తమ సిబ్బందితో సీఐ సత్యనారాయణ నేతృత్వంలో మంగళవారం దాడులు నిర్వహించారు. అప్పటికే నెయ్యి డబ్బాలు వరుసగా పేర్చి ఉండటం గమనించారు. అక్కడ పామాయిల్ కలిపి నెయ్యిని కల్తీ చేస్తున్నట్లు గుర్తించారు. సుమారు 100లీటర్లు కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. కేంద్రం నిర్వహణకు అనుమతి పత్రాలను నిర్వాహకులను కోరగా, వారి నుంచి సరైన సమాధానం రాలేదు. ఈ కేంద్రం నడిపేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లేదని విచారణలో వెల్లడైంది. దీంతో ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేశారు.

కిరాతకులు!

అనగానివారిపాలెంలో భార్యకు నిప్పంటించి పరారైన భర్త
ఊరటూరు గ్రామంలో భార్యను ఇటుక రాయితో కొట్టి హత్య

జీవితాంతం తోడుంటానని అగ్నిసాక్షిగా చేసిన ప్రమాణం మరచిపోయారు. కలకాలం తోడునీడగా ఉండాల్సినవారే వారి భార్య ప్రాణాలు హరించారు. మంగళవారం గుంటూరు, కృష్ణా జిల్లాలోని రెండు గ్రామాల్లో జరిగిన సంఘటనలు అమరావతి పరిధిలో కలకలం రేపాయి.

నడింపల్లి(చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే : తనతో ఏడడుగులు నడచిన భార్యను అగ్నికి ఆహుతి చేశాడు. కిరోసిన్ పోసి నిప్పటించి.. ఆపై ఇంటికి గొళ్లెంపెట్టి పరారయ్యాడు. బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన చెరుకుపల్లి మండలం నడింపల్లి పంచాయతీ పరిధిలోని అనగానివారిపాలెంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన ఈవూరి కోటేశ్వరరావుకు నిజాంపట్నం మండల ప్రజ్ఞంకు చెందిన రాధతో 2008లో వివాహమైంది. వీరికి ఇద్దరు చరణ్, జ్ఞానేశ్వర్ కుమారులున్నారు. కోటేశ్వరరావు డిగ్రీ చదివి వ్యవసాయం చేస్తూ ఆటో నడుపుతున్నాడు. చెడు వ్యసనాలకు బానిసగా మారాడు. రాధ 2011 నుంచి గ్రామంలోనే అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తోంది. వివాహమైనప్పటి నుంచి భార్యాభర్తల మధ్య మనస్పర్థలున్నాయి. ఇటీవల గొడవలు తారాస్థాయికి చేరాయి. ఇటీవల రాధ గ్రామంలో వరి నాట్లుకు వెళ్లడంతో కోటేశ్వరరావు అక్కడికి వెళ్లి పొలంలోనే చితకబాదాడు. పక్కన ఉన్న మహిళలు అడ్డుకోగా దుర్భాషలాడి ఆమెను ఇంటికి తీసుకొచ్చి మళ్లీ కొట్టాడు. రాధ ఇంటి నుంచి బయటకు రావడంతో పెద్దలు సర్ది చెప్పి పంపారు. ఈ నెల 16న సాయంత్రం ఇంట్లో మరలా గొడవ జరిగింది. కోటేశ్వరరావు ఇంట్లో ఉన్న డబ్బాలోని కిరోసిన్‌ను భార్యపై పోసి నిప్పంటించాడు. బయటకు వచ్చి తలుపులకు గొళ్లెం పెట్టి పరారయ్యాడు. ఆమె కేకలు విన్న చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం చెరుకుపల్లిలోని ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడ్నించి గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. సమాచారం అందుకొన్న ఐసీడీఎస్ పీడీ నిర్మల ఆమెను



ఈవూరి రాధా

పరామర్శించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు న్యాయమూర్తి సమక్షంలో బాధితురాలి నుంచి వాంగ్మూలం నమోదు చేశారు. కేసును చెరుకుపల్లికి బదిలీ చేయగా ఎస్సై జి.రాజేశ్వరరావు ఈ నెల 17న కేసు నమోదు చేశారు. చికిత్స పొందుతూ బాధితురాలు మంగళవారం మృతిచెందింది.

కాళ్లు పట్టుకొన్నా కనికరించలేదు.. ఎప్పటిలాగే రోజూ తాగివచ్చి తనను కొట్టే భర్త ఆ రోజు కూడా కొట్టి వదిలేస్తాడని అనుకొన్నానని, కానీ ఇంత పనిచేస్తాడనుకోలేదని బాధితురాలు వాంగ్మూలం ఇస్తూ తోటి అంగన్‌వాడీ కార్యకర్తల వద్ద వాపోయింది. చంపొద్దని కాళ్లు పట్టుకొన్నా కనికరించలేదని, బయటకి వస్తానేమోనని తలుపులకు గొళ్లెం పెట్టి వెళ్లిపోయాడని పేర్కొంది. తన ఇద్దరు పిల్లలను అత్తింట్లో ఉంచొద్దని, పుట్టింటి వారికి అప్పగించాలని కోరింది. రాధ ఎన్ని గొడవలు జరిగినా సర్దుకుపోయిందని, తన పిల్లల పరిస్థితిని తలచుకుని మనోవేదనకు గురైందని అంగన్‌వాడీ కార్యకర్తలు కన్నీటి పర్యంతమయ్యారు.

నిందితునికి అండగా పోలీసులు!.. ఈ సంఘటనను పోలీసులు మొదటి నుంచి రహస్యంగా ఉంచారు. మీడియాకు తెలియకుండా జాగ్రత్త పడ్డారు. చెరుకుపల్లి పోలీసు స్టేషన్‌లో కొందరు సిబ్బంది నిందితునికి అండగా నిలిచారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నెల 20న నిందితుడ్ని అరెస్ట్‌ను చూపి కోర్టులో హాజరుపరచిన విషయం కూడా బయటకు రానివ్వలేదు. కోటేశ్వరరావు మొదటి నుంచి రౌడీలా ప్రవర్తించేవాడని గ్రామస్థులు అంటున్నారు. పెంచి పెద్ద చేసిన బాబాయి మోర్ల నాంచరయ్యపై, అత్తమామలపైన కూడా పలుమార్లు చిన్న చిన్న విషయాలకు కూడా చేయిచేసుకునేవాడని, పోలీసులకు ఫిర్యాదులు అందాయని పేర్కొంటున్నారు. ఇంతటి కిరాతకానికి పాల్పడిన నిందితుడ్ని కాపాడేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

ఇటుకరాయితో కొట్టి హత్య



జ్యోతి(42) దాచిన చిత్రం

ఉరుటూరు (గ్రామీణపామర్రు), న్యూస్‌టుడే: అనుమానంతో భర్త భార్యను ఇటుక రాయితో కొట్టి హత్య చేసిన సంఘటన పామర్రు మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు సంఘటన వివరాలు.. పామర్రు మండలం ఉరుటూరు గ్రామానికి చెందిన పల్లపోతు సత్యానారాయణ(47), జ్యోతి (42) భార్యభర్తలు. కొంత కాలం కిందట దంపతుల నడుమ మనస్పర్థలు తలెత్తాయి. దీంతో ఒకే ఇంట్లో ఉంటూ వేర్వేరుగా జీవిస్తున్నారు. సోమవారం రాత్రి సత్యనారాయణ పొలానికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఉరుటూరు శివారు నల్లకుంటలో నివాసం ఉంటున్న శ్రీను ఇంటో ఉన్నాడు. ఈ సందర్భంలో భార్యపై అనుమానంతో సత్యనారాయణ గొడవపడ్డాడు. మాటామాట పెరిగిన సందర్భంలో ఇటుక రాయి తీసుకుని భర్య కనతపై గట్టిగా కొట్టాడు. తీవ్ర రక్తస్రావమై ఆమె పడిపోయింది. ఇరుగుపొరుగు జ్యోతి సోదరుడికి సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చి చూడగా జ్యోతి మృతి చెంది పడి ఉంది. ఘటనపై పామర్రు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

లొంగిపోయిన నిందితుడు. భార్యను హత్య చేసిన అనంతరం సత్యనారాయణ నేరుగా పామర్రు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. తన భార్యను ఇటుకతో మోది చంపినట్లు చెప్పాడు. డీఎస్పీ మహేష్, గుడివాడ రూరల్ సీఐ శ్రీనివాసరావులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

కళాంజలిలో చందేరి కుర్తా నయా కలెక్షన్స్



ఈనాడు, హైదరాబాద్

కళాంజలిలో ఈతరం మెచ్చే సరికొత్త వస్త్ర కలెక్షన్లు వచ్చాయి. వానాకాలంలో ధరించడానికి అనువైన.. మరెక్కడా దొరకని డిజైన్లతో పెటిట్ బ్లాసమ్ వస్త్రశ్రేణిని తీసుకొచ్చింది. పక్షులు, పువ్వుల ఎంబ్రాయిడరీ, ప్రింట్స్‌తో ఇవి ఎంతో స్టైలిష్‌గా ఉన్నాయి.

చందేరి కుర్తాపై పాస్టల్ ఫ్లోరల్ ఎంబ్రాయిడరీ, యోక్ వద్ద పిన్‌టక్ డిటైల్‌తో రూపొందిన వస్త్రాలు ఎంతో నాజూగ్గా ఉన్నాయి. ముదురు ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో ఈ డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వివరాలకు www.kalanjali.com, www.facebook.com/kalanjaliworld సందర్శించండి.

అంగన్‌వాడీ కేంద్రాల భవనాలకు సొంత స్థలాలు: కలెక్టరు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మిస్తున్న క్రమంలో, వీటికి సొంత స్థలాలు సమకూరేలా చూడాలని రెవెన్యూ అధికారులను కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 3,812 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, వీటిల్లో 1090 కేంద్రాలకు సొంత స్థలాలు లేవన్నారు. వీటికి స్థలాలను సమకూర్చాలని ఆర్డీఓలు, తహసిల్దార్లను ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి దాతల సహకారం తీసుకోవాలని కోరారు. అన్న అమృత హస్తం, రక్తహీనత నివారణ తదితరాలపై సమీక్షించారు. సమావేశంలో డీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, విజయవాడ ఆర్డీఓ ఎస్.హరీష్, డీపీఓ ఆనందబాబు, ఐసీడీఎస్ పీడీ కె.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

చనుమోలు పైవంతెన వద్ద ముంపు సమస్యకు పరిష్కారం: నగరంలోని పాల కర్మాగారం సమీపంలోని చనుమోలు వెంకట్రావు పైవంతెన ప్రాంతం తరచూ ముంపునకు గురిఅవుతున్న క్రమంలో సమస్యకు పరిష్కార మార్గంగా మురుగు నీటి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని నగర పాలక సంస్థ అధికారులను కలెక్టరు ఆదేశించారు. చనుమోలు వంతెన వద్ద మురుగు కాల్వ నిర్మాణం, సర్వీసు రోడ్డు విస్తరణపై నగరంలోని తమ విడిది కార్యాలయంలో కలెక్టరు సమావేశాన్ని నిర్వహించారు. బుడమేరు వరద, అధిక వర్షాల వల్ల ముంపు సమస్య ఏర్పడుతుందన్నారు. సమావేశంలో వీఎంసీ కమిషనరు జె.నివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీకోసం అర్జీల పరిష్కారంలో ప్రథమ స్థానం: మీకోసం కార్యక్రమంలో దాఖలవుతున్న అర్జీల పరిష్కారంలో రాష్ట్రంలో కృష్ణా జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నట్లు కలెక్టరు తెలిపారు. 12,21,279 అర్జీలు రాగా, వీటిలో 12,14,665 అర్జీలను (99.47 శాతం) పరిష్కరించడం ద్వారా ప్రథమ స్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. పరిష్కార వేదికలో వచ్చిన 7,300 అర్జీల్లో 5,300 పరిష్కరించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చిన 11 అర్జీల్లో 10 పరిష్కరించామని, ఏపీ సీఎం కనెక్టవిటీ గ్రీవెన్‌సెల్‌లో 183 అర్జీలకు 109 అర్జీలను (60 శాతం) పరిష్కరించి, మొదటి స్థానంలో ఉన్నట్లు వివరించారు.

జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం: కలెక్టరు

విజయవాడ సబ్‌కలెక్టరేట్: జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను విస్తృత పరచి, యువతకు చేయూత నిచ్చేలా కార్యక్రమాలను చేపట్టినట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ రేచల్ ఛటర్జీ (విశ్రాంత ఐఏఎస్), ప్రధాన కార్యదర్శి ఎస్.బాలసుబ్రహ్మణ్యం (విశ్రాంత ఐఏఎస్) తదితరులతో నగరంలోని తమ విడిది కార్యాలయంలో మంగళవారం కలెక్టరు సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూత్ రెడ్ క్రాస్, జూనియరు రెడ్ క్రాస్‌లను బలోపేతం చేసే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. అన్ని కళాశాలల్లో జూనియరు రెడ్ క్రాస్ సంస్థలు పనిచేసేలా కళాశాలల యాజమాన్యాలకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ కార్యాలయానికి కావాల్సిన స్థలం మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకును బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టరు తెలిపారు. ఛటర్జీ మాట్లాడుతూ సంస్థ కార్యాలయానికి స్థలం మంజూరు చేయడానికి హామీ ఇచ్చిన కలెక్టరును అభినందించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువత వృత్తి నైపుణ్యాలు పెంపొందించే విధంగా సంస్థ ద్వారా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముఖ్యంగా హోం నర్సింగు, కంప్యూటరుపై ప్రతి ఒక్కరికీ నైపుణ్యం ఉండేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు డాక్టరు ఎ.శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టరు ఇళ్లా రవి, విజయవాడ ఆర్డీఓ ఎస్.హరీష్, తహసిల్దార్ ఆర్.శివరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక



బాలికల జట్టు



బాలుర జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఒంగోలులో వచ్చే నెల ఒకటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ (అండర్-15) బాలబాలికల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక పోటీలను మంగళవారం పాయకాపురంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఎంపికలు నిర్వహించారు. జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 160 మంది బాలబాలికలు హాజరయ్యారని ఆ సంఘం కార్యదర్శి కాకర్ల శ్రీనివాసరావు తెలిపారు. ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశామని పేర్కొన్నారు.

బాలికల జట్టు: ఆర్.నాగలక్ష్మి, కె.నలిని, సీహెచ్‌లావణ్య, పి.గౌతమి, కె.కనకదుర్గ, నీలిమ, సింధు, లిఖిత, నాగమాధురి, తనూజ, నవ్య, మౌనిక, సుప్రియ, స్వాతి, పద్మావతి, సాయి అన్విత

బాలుర జట్టు: కేవీవీఎన్‌వీప్రసాద్, ఎస్. స్నేహల్, జి.గోపీకృష్ణ, కె.నవీన్, ఎ.మనికంఠ, సీహెచ్‌వెంకటనరసయ్య, డి.యశ్వంత్‌కుమార్, కె.సుమంత్, సీహెచ్ వినీత్‌కుమార్, టి.బాలరాజు, బి.నితీష్‌కుమార్, కె.భాస్కర్, పి.పాల్ దివ్యకాంత్, ఎంఎస్‌ఎన్‌ఎంసుబ్రహ్మణ్యం, జేఎల్‌కార్తీక్, కె.వసంతరావు

27న జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్, జిల్లా జట్ల ఎంపిక

విజయవాడ క్రీడలు: జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న కలిదిండి జడ్పీహెచ్ స్కూల్‌లో జిల్లా సబ్ జూనియర్ (అండర్-16) బాలబాలికల ఛాంపియన్‌షిప్‌తో పాటు జిల్లా జట్లను ఎంపిక చేస్తామని ఆ సంఘం కార్యదర్శి వైవీబీవీప్రసాద్ తెలిపారు. జనవరి 2, 2002 తర్వాత జన్మించిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు వయసు ధ్రువీకరణ, ఆధార్ కార్డు నకలు కాపీతో ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు పాఠశాల మైదానంలో హాజరుకావాలని, వివరాలకు 8519837709 నంబరులో సంప్రదించాలని సూచించారు.

27న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక

ఆత్కూరు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం మంగళవారం ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌ను సందర్శించారు. ఈనెల 27 తేదీన ఇక్కడ నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రారంభించేందుకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై పరిశీలించారు. ఆడిటోరియంలో కుర్చీల ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం ప్రముఖులకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. శిబిరానికి దాదాపు 1,200 మంది హాజరవుతున్నారని, తాగునీటి వసతి కల్పించాలని ట్రస్ట్ నిర్వాహకులకు సూచించారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 మార్కండేయులు, ఆర్డీవో సీహెచ్ రంగయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 88, రిటైల్ ధర - 103, చికెన్ విత్ స్కిన్ -144, చికెన్ స్కిన్‌లెస్ - 170
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 95, 103, 114 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

జేకేసీలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మాచవరం (సీతారాంపురం): మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ)లో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి తెలిపారు. శిక్షణలో అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అవసరమైన అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్, తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. జేకేసీలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రభుత్వ గుర్తింపు పత్రం ప్రదానం చేయనున్నట్లు, కళాశాలలో నిర్వహించే క్యాంపస్ డ్రైవ్‌లకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. ఏదైనా కళాశాలలో డిగ్రీ, పీజీ చదువుతున్నవారు, పూర్తి చేసిన వారు శిక్షణకు అర్హులన్నారు. శిక్షణా కాలం మూడు నెలల పాటు ఉంటుందన్నారు. ప్రవేశ రుసుం రూ.550లు. ఎస్.సీ., ఎస్.టీ అభ్యర్థులకు రూ.50లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. తరగతులు ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలోని జేకేసీ కార్యాలయంలో దరఖాస్తులు పొందవచ్చన్నారు.

గన్నవరం

వ్యర్థం.. 'అర్థ'వంతంగా!

ఉంగుటూరు, హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే

అందుబాటులోకి ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం

స్వచ్ఛభారత్ దిశగా ఉంగుటూరు

పల్లెల్లోకి అడుగు పెట్టగానే ఎక్కడ చూసినా కళ్లకు కట్టేది వ్యర్థాలే. రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో నెలల తరబడి చెత్త పేరుకుపోయి, అపరిశుభ్రత తాండవిస్తుంది. మండల కేంద్రాలతో సహా దాదాపుగా ఏ పంచాయతీలోనూ డంపింగ్ యార్డులు లేకపోవడంతో ఈ పరిస్థితులు అనివార్యంగా మారాయి. ఫలితంగా పందులు, దోమలు, ఈగల స్వైరవిహారం, ఆ వెంటే అంటువ్యాధులు ప్రబలడం పరిపాటిగా తయారైంది. స్వచ్ఛ భారత్ నేపథ్యంలో దీని ప్రక్షాళనకు ప్రభుత్వాలు నడుంబిగించాయి. ఇందులో భాగంగా ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రాల ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభించారు. ఈ క్రమంలో గన్నవరం నియోజకవర్గంలోని మూడు మండల కేంద్రాల్లో వీటి నిర్మాణం చేపట్టారు. వీటిల్లో ఉంగుటూరు కేంద్రం అందుబాటులోకి రావడంతో పరిశుభ్రత దిశగా గ్రామం అడుగులు వేస్తోంది.



ఉంగుటూరులో ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రం

సువిశాల స్థలంలో : మండల కేంద్రమైన ఉంగుటూరులో 670 ఇళ్లు ఉన్నాయి. 2011 లెక్కల ప్రకారం 2,333 మంది జనాభా ఉన్నారు. గ్రామాన్ని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దత్తత తీసుకోవడంతో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ఇక్కడ ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రం మంజూరైంది. ఇందుకోసం 1.83 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. రూ.3.90 లక్షల వ్యయంతో నిర్దేశిత నమూనా ప్రకారం కేంద్రాన్ని నిర్మించారు.

చెత్త సేకరణ షురూ : నెల క్రితమే కేంద్రం అందుబాటులోకి రావడంతో గ్రామ పంచాయతీ ఇంటింటి నుంచి చెత్త సేకరణ ప్రారంభించింది. తొలివిడతగా తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు 200 బుట్టలు పంపిణీ చేశారు. చెత్త తరలించేందుకు రెండు రిక్షాలు ఏర్పాటు చేశారు. గ్రీన్ అంబాసిడర్లుగా పేర్కొనే ఇద్దరు ప్రతి రోజూ వీధుల్లో తిరుగుతూ చెత్తను సేకరించి, ఘన వ్యర్థ కేంద్రానికి తరలిస్తున్నారు. వీరితో పాటు మరో అయిదుగురు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించడం, వ్యర్థాల తరలింపు, నిర్వహణను పర్యవేక్షిస్తుంటారు. గ్రామంలో వివాహాలు జరిగినప్పుడు ముందస్తుగా సమాచారమిస్తే రిక్షాలను ఏర్పాటు చేసి చెత్తను తరలించే కార్యాచరణ కూడా చేపట్టడం విశేషం.

ఇతర వ్యర్థాలు : కేవలం, చెత్త, చెదారాలే కాకుండా అన్ని తరహా వ్యర్థాలను సేకరించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. ముఖ్యంగా పర్యావరణానికి విఘాతం కల్గించే ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు వ్యర్థాలను సేకరించి ముక్కలు, పొడిగా చేసే పరికరాలు, వాడేసిన శానిటరీ న్యాప్‌కిన్లు, ప్యాక్ చేసే ఇన్సులేటర్ వంటివి ఏర్పాటు చేయబోతున్నారు. దీంతో పాటు వాడేసిన సంచులను కిలో రూ.15 చొప్పున చెల్లించి ప్రజల్నుంచీ కొనుగోలు చేస్తారు. వీటిని కంకిపాడులో ఉన్న కేంద్రానికి తరలిస్తారు. అక్కడ వీటిని ముక్కలుగా చేసి తారుతో నిర్మించే రహదారులకు వినియోగించేలా కార్యాచరణ రూపొందించారు.



చెత్తను సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్లు



వర్మీకంపోస్టు తయారీకి వీలుగా..

పక్కాగా నిర్వహణ : ఎన్.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి

ఘనవ్యర్థ కేంద్రం నిర్వహణ పక్కాగా ఉండేలా ఏర్పాట్లు చేపడుతున్నాం. రాబోయే రోజుల్లో అన్ని వ్యర్థాలను సేకరిస్తాం. తద్వారా వీధుల్లోనూ, ఇళ్లల్లోనూ చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. కేంద్రానికి అప్రోచ్ రహదారి, రాత్రి కాపలాదారు, అతను ఉండేందుకు వసతి వంటివి త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ప్రజలు దీని లక్ష్యాన్ని అర్థం చేసుకుని సహకరించాలి.

స్వచ్ఛ గ్రామంగా

ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రం అంటే మొదట అవగాహన లేకపోవడంతో ఏదోలే అనే భావన ఉండేది. కానీ అందుబాటులోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యాచరణ మంచి ఫలితాన్నిస్తుంది. గ్రామం మొత్తం పరిశుభ్రంగా మారేందుకు ఆస్కారం ఏర్పడటంతో పాటు, పంచాయతీకు ఆదాయం లభిస్తుంది. భవిష్యత్తులో ఇది ఉపయుక్తంగా ఉంటుంది.

- కె. వరప్రసాద్, సర్పంచి, ఉంగుటూరు

ఉభయ కుశలోపరి

పశువుల పేడను పిట్‌లలో వేసి వర్మీ ఎరువు తయారు చేసే ప్రక్రియ ఇటు రైతులకు, అటు పంచాయతీకి ప్రయోజనకరంగా మారింది. ఉదాహరణకు 100 కిలోల పేడ కుప్ప నుంచి 30 కిలోల వర్మీ ఎరువు తయారవుతుంది. 45 రోజుల తర్వాత ఇది అందుబాటులోకి వస్తుంది. ఇందులో సగం రైతుకు, మిగతా సగం పంచాయతీకి చెందుతుంది. పంచాయతీ వాటాగా వచ్చిన ఎరువుని కిలో రూ.15కు విక్రయిస్తారు. తద్వారా ఆదాయం సమకూరుతుంది.

పేడకుప్పలు మాయం

సాధారణంగా పల్లెల్లో ఇంటి ఆవరణలోనూ, లేకుంటే రహదారి అంచుల్లోనూ పేడకుప్పలు వేయడం ఆనవాయితీ. దీని వల్ల పారిశుద్ధ్యానికి విఘాతం కల్గుతున్నా, ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఏంచేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఘనవ్యర్థ కేంద్రం అందుబాటులోకి రావడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది. పేడ కుప్పలను కేంద్రానికి తరలించి వర్మీ ఎరువుగా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఇటీవలే ఎక్స్‌కవేటర్‌ను ఏర్పాటు చేసి దాదాపు 60 టన్నుల పేడకుప్పలను తరలించారు.



పేడ కుప్పలను తరలిస్తున్నారిలా

ఎల్ఈడీ దీపాలు వేయించండయ్యా!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని సీతారామపురం గ్రామంలో జిల్లా అటవీ అధికారి బెనర్జీ ఆధ్వర్యంలో మండల అధికారుల బృందం మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించింది. గ్రామస్థులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎల్ఈడీ దీపాలు వేయించాలని కోరగా.. పరిష్కారం చూపుతామని డీఎఫ్‌వో హామీ ఇచ్చారు. పంచాయతీ నిధులు తదితరాల గురించి ఆరా తీశారు.

గన్నవరంలో రోడ్డు భద్రతా సర్వే



సర్వే చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్) : రామవరప్పాడు నుంచి హనుమాన్‌జంక్షన్ వరకూ గల జాతీయ రహదారి భాగంలో భద్రతా నిబంధనలు ఎలా ఉన్నాయో పరిశీలించేందుకు ఉద్దేశించిన అధ్యయనాత్మక సర్వే మంగళవారం గన్నవరంలో ప్రారంభమయింది. కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయానికి చెందిన సివిల్ విద్యార్థుల బృందం ఈ సర్వే చేస్తోంది. స్థానిక పోలీసులు వారికి సహకరిస్తున్నారు. రోడ్డు మార్జిన్లు, నాణ్యత, వాహనాల రద్దీ, వేగ నియంత్రణలు, భద్రతా సూచికల ఏర్పాటు తదితర అంశాలను ఈ సర్వేలో పరిశీలిస్తారు.

సీఎం సహాయనిధి అందజేత



సీఎం సహాయనిధి ఉత్తర్వులు అందజేస్తున్న తెదేపా నాయకులు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : తెంపల్లి హత్యల సంఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జొన్నలగడ్డ అవినాష్‌ను ఆదుకునేందుకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ముందుకువచ్చారు. ఆయన సిఫారసు మేరకు బాలుడి చికిత్స కోసం అత్యవసరంగా రూ.3,79,000 సీఎం సహాయ నిధి నుంచి విడుదలయ్యాయి. నిధుల విడుదల ఉత్తర్వులను తెదేపా నాయకులు, ఎంపీపీ పట్రా కవిత, వ్యవసాయ మార్కెట్‌యార్డు అధ్యక్షులు పొట్లూరి బసవరావుల చేతుల మీదుగా బాధిత బాలుడి బంధువులకు మంగళవారం అందించారు. గన్నవరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పడమట సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు



జంక్షన్‌లో కేకు కోస్తున్న అభిమానులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : చలనచిత్ర కథానాయకుడు, మాజీ కేంద్రమంత్రి చిరంజీవి పుట్టినరోజును ఆయన అభిమానులు జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మావులూరి అంజిబాబు ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య బధిరుల పాఠశాలలో కేకు కోశారు. విద్యార్థులకు మిఠాయిలు, రాతపుస్తకాలు పంపిణీ చేశారు. స్థానిక ప్రముఖులు నక్కా గాంధీ, తూము హరిబాబు, అభిమాన సంఘం పట్టణ అధ్యక్షుడు గంధం రామారావు, బండారు నాని, జి.వెంకట్, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటల వినియోగాన్ని పెంచాలి



నీటికుంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : పొలాల్లో నీటి కుంటల తవ్వకం వల్ల అనేక ప్రయోజనాలుంటాయని గన్నవరం వ్యవసాయశాఖ సహాయసంచాలకురాలు జేయస్ జయప్రద సూచించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్యసంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సించాయ్ యోజన కింద మంగళవారం గన్నవరంలో నీటి వినియోగ సామర్థ్యంపై శిక్షణా సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. నీటికుంటల ఏర్పాటు వల్ల వ్యవసాయ నీటివినియోగ విధానంలో సానుకూల మార్పులు వస్తాయని వివరించారు. నీటికుంటల తవ్వకం, నిర్వహణకు సంబంధించిన అంశాలను వివరించారు. అనంతరం సమీపంలోని కుంటలను పరిశీలించారు. ఆత్మ సహాయసాంకేతిక నిర్వాహకురాలు రజియా సుల్తానా, ఏవో తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం

నేడు మీ ఇంటికి-మీ భూమి

కోడూరుపాడు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మీ భూమి- మీఇంటికి కార్యక్రమంలో భాగంగా బుధవారం కోడూరుపాడులో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. ఉదయం కోడూరుపాడులో, మధ్యాహ్నం శోభనాద్రిపురంలో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు.



రైతుబజారు ఏర్పాటుకు స్థల పరిశీలన

కార్యాచరణకు ఆర్డీవో ఆదేశం 'ఈనాడు' కథనాల ఫలితం



స్థలానికి సంబంధించిన పటాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే

హనుమాన్‌జంక్షన్‌లో ప్రభుత్వ రైతుబజారును అందుబాటులోకి తెచ్చే విషయంలో అధికారులు కార్యాచరణను వేగవంతం చేశారు. గతంలో నిర్మించిన బజారు జనరద్దీకి దూరంగా ఉండటం, ప్రైవేటు మార్కెట్ల జోరుతో నాలుగేళ్లుగా మూతపడి, వినియోగదార్లు అధిక ధరలకు ప్రైవేటు దుకాణాల్లో కూరగాయలు కొనుగోలు చేయాల్సి వస్తున్న సంగతి తెల్సిందే. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ప్రచురించిన వరస కథనాలకు కలెక్టర్ లక్ష్మీకాంతం స్పందించి, చర్యలకు ఆదేశించిన సంగతి విదితమే. తాజా పరిణామాలతో రైతుబజారును అందరికీ అందుబాటులో ఉండే చోట ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం నూజివీడు రోడ్డులో విద్యుత్తు ఉపకేంద్రం పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా ఎంపిక చేశారు. నూజివీడు ఆర్డీవో సీహెచ్.రంగయ్య మంగళవారం సాయంత్రం ఈ స్థలాన్ని పరిశీలించారు. మూడు సర్వే సంఖ్యల్లో 1.43 ఎకరాల వరకు ఉన్న ఈ స్థలాన్ని విద్యుత్తు శాఖ ఉపయోగించుకుంటుంది. ఇందులో కొంత భాగం నిరుపయోగంగానే ఉంది. అందులో 20 సెంట్లను రైతుబజారుకు కేటాయించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆర్డీవో ఈ స్థలాన్ని పరిశీలించారు.

ఏడో రోజుకు చేరిన సమ్మె



ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామీణ తపాలా ఉద్యోగుల పని భారం తగ్గించడంతో పాటు, కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మెలో భాగంగా హనుమాన్‌జంక్షన్ తపాలా శాఖ పరిధిలో ఉద్యోగులు చేస్తున్న ఆందోళన ఏడో రోజుకు చేరుకుంది. మంగళవారం వీరంతా విధులు బహిష్కరించి తమ డిమాండ్లు ఆమోదించాలంటూ నినాదాలు చేశారు. కేవీ.సత్యనారాయణ, ఎంజే వేదనాయకం, అజ్మతుల్లా, సుభాని, పటాన్‌ఖాన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అవసరాలు తీర్చడానికి..

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ సంక్షేమ పథకాల పరిధిలోకి రాని వివిధ సామాజిక అవసరాలను తీర్చాలనే ఉద్దేశంతో మానవత స్వచ్ఛంద సంస్థను స్థాపించారని ఆ సంస్థ జిల్లా డైరెక్టరు మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. వ్యక్తిగతసేవలు, విద్యారంగం, పేదలు, సామాన్యుల అవసరాలు తీర్చుతున్నట్లు చెప్పారు. మంగళవారం జంక్షన్‌లో 25మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జంక్షన్ శాఖ అధ్యక్షుడు పొట్లూరి శేషాచలం దంపతులు, నారగాని కొండలరావు, నరహరిశెట్టి బాబూరావు, సభ్యులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడు పర్యావరణానికి ప్రతీక



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న పుట్టగుంట, సీఐ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : మట్టి వినాయకుడు పర్యావరణానికి ప్రతీకగా భావించి ఆదరించాలని పారిశ్రామికవేత్త, గ్లోబల్ ట్రస్టు అధ్యక్షుడు పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హనుమాన్‌జంక్షన్ పోలీసు స్టేషనులో స్థానికులకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. సీఐ జయకుమార్ ఆధ్వర్యంలో వినాయక చవితి పందిళ్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. సాధ్యమైనంత వరకూ పర్యావరణానికి హానిజరగకుండా, చుట్టుపక్కల ప్రజల సాధారణ జీవితాలకు ఇబ్బంది కలుగకుండా చవితి ఉత్సవాలు చేసుకోవాలని సీఐ సూచించారు. ఎస్సై విజయకుమార్, పోలీసు బృందం పాల్గొన్నారు.



పంపినవారు : పి.దేవర్షిణి, ప్రసాదంపాడు

విఘ్నేశ్వరుడిని ఆవిష్కరిద్దాం

ఈ నెల 25న వినాయక చవితి. ఈ పండుగకు పర్యావరణ హిత గణపతి విగ్రహాలను వినియోగిద్దాం. మట్టి, కూరగాయలు, వివిధ రకాల ఫలాలు, మిఠాయిలు తదితర తినుబండారాలతో పాటు మట్టిలో సులభంగా కలిసిపోయే గుణాలు గల పదార్థాలతో మట్టి ప్రతిమల్ని తయారు చేయొచ్చు. బొజ్జగణపయ్యతోపాటు తల్లిదండ్రులైన శివపార్వతులతో కలిసి ఉన్న ఆది దేవుని రూపాలను చిత్రలేఖనం ద్వారా ఆవిష్కరించొచ్చు. ఇలా విద్యార్థులు, పిల్లలు తయారు చేసిన గణపతి బొమ్మలు, గీసిన చిత్రాలను 'ఈనాడు'లో ప్రచురించదలిచాం. మీరు చేయాల్సిందల్లా మీరు సృజనాత్మకంగా తయారు చేసిన ప్రతిమ, గీసిన చిత్రాలను మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈ కింది పేర్కొన్న వాట్సప్ సంఖ్యకు పంపడమే. వాటిలో విభిన్నమైన వాటిని ఎంపిక చేసుకొని ప్రచురిస్తాం.

మా వాట్సప్ సంఖ్య
98486 27585

ఎరువుల యాజమాన్యం అవసరం

పాతపాడు(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : కె.వి.కండ్రిక, పాతపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో బి.మురళీకిశోర్ మాట్లాడుతూ.. వరి దుబ్బు చేసే దశలో నీరు పలుచగా ఉంచుకోవాలని సూచించారు. పిలకలు పెరిగి, దిగుబడులు సాధించవచ్చన్నారు. ఎరువుల యాజమాన్యంపై సూచనలు ఇచ్చారు. ఆకుముడుత పురుగు ఉద్ధృతంగా ఉందన్నారు. నివారణ చర్యలు వివరించారు. విస్తరణాధికారి కె.శ్రీశైలవాణి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు వివరిస్తున్న మురళీ కిశోర్, శ్రీశైలవాణి తదితరులు

ఉపాధ్యాయురాలి మృతికి సంతాపం

వీరవల్లి(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : వీరవల్లి శివారు నారాయణపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బేతపూడి మేరీఫ్లారెన్స్‌రాణి(47) మృతిచెందారు. ఈమెకు భర్త, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. విషజ్వరం వల్లే ఈమె చనిపోయారని ప్రచారం జరుగుతోంది. కుటుంబసభ్యులు మాత్రం దీనిని ధ్రువీకరించలేదు. మంగళవారం కోడూరుపాడుకు తీసుకొచ్చిన ఆమె మృతదేహానికి ఎంఈవో జాన్సన్, జడ్పీటీసీ కైలే జ్ఞానమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళి అర్పించారు. అనంతరం స్వగ్రామం కంకిపాడు మండలం గొడవర్రుకు తరలించారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : గ్రామీణ వైద్యులకు పారా మెడికల్ శిక్షణ ఇచ్చి, వారికి ప్రభుత్వ గుర్తింపు ఇచ్చేందుకు అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి గ్రామీణ వైద్యులు ధన్యవాదాలు ప్రకటించారు. బాపులపాడు మండల గ్రామీణవైద్య సంఘం అధ్యక్షులు సుధాకర్, నాయకులు రంగారావు, నరసింహారావు తదితరులు మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి మద్దతుతో రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

గన్నవరం, న్యూస్‌టుడే : గన్నవరం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 33కేవీ విద్యుత్తు లైను మరమ్మతుల వల్ల బుధవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 వరకు విద్యుత్తు ఉండదని అధికారులు తెలిపారు. ఎఫ్‌సీఐ గోదాములు, కేసరపల్లి, అప్పారావుపేట, అజ్జంపూడి, బుద్ధవరం, దుర్గాపురం, మేధాటవర్స్, సుందరయ్య కాలనీ, వీరపనేనిగూడెం, మెట్లపల్లి, తెంపల్లి, ఉషాస్పిన్ కోట్, బల్లిపర్రు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని చెప్పారు.

కాల్వ అభివృద్ధిపై హర్షం

తిప్పనగుంట(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : సాగునీటి ప్రవాహానికి అనువుగా లేని తిప్పనగుంట ఛానల్‌ను బాగుజేయించినందుకు పలువురు రైతులు మంగళవారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఆయన కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో కాల్వకు మరమ్మతులు అవసరమని కొన్నిరోజుల క్రితం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకి, రైతులు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన వెంటనే తగు చర్యలు చేపట్టారు. ఆయుకట్టుకు సక్రమంగా నీరు చేరుతుంది. సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మొవ్వా రాజారావు, మూల్పూరి రాజేంద్ర, ప్రభుకాంత్‌లు వంశీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.




ఎమ్మెల్యే వంశీకి కృతజ్ఞతలు తెల్పుతున్న రైతులు



విజయవాడ గ్రంథాలయంలో సింగపూర్ ప్రతినిధి బృందంతో మన అధికారులు

మహామహులు, మేధావులు పుస్తక పఠనం ద్వారానే ఎదిగారు. భారత జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వంటి వ్యక్తులు పరిపూర్ణమైన వ్యక్తులుగా ఎదగడం వెనుక పుస్తక పఠనమే కీలకమన్న విషయాన్ని మనం మరచిపోకూడదు. అందుకే పుస్తక పఠనం జీవితంలో భాగం కావాలి. ఇందుకోసం రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ విస్తృత కార్యాచరణకు సిద్ధమైంది..



జీవితం చదివేందుకు..

పుస్తక పఠనం పెంచేందుకు కార్యాచరణ సింగపూర్ సహకారంతో అడుగులు

తెనాలి(మారీస్‌పేట)న్యూస్‌టుడే:

చదవడమనే ప్రక్రియను నిరంతరం కొనసాగించేందుకు, రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ పక్కా ప్రణాళికలను తయారు చేసింది. గ్రామగ్రామాన రీడింగ్ అలవాటును పెంచేందుకు ఉద్యమ రూపంలో ముందుకు తీసుకెళ్లాలనే కృతనిశ్చయంతో కదులుతున్నారు. దీని కోసం అవసరమైన అన్ని దారులను తెరుస్తున్నారు. ఇటీవల సింగపూర్ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థకు వచ్చి, పరస్పర చర్చలు జరిపారు. తమదేశంలో గ్రంథాలయాల పరిస్థితిని, దాని అభివృద్ధికి వారు చేసిన కృషిని వివరించారు. త్వరలో రాష్ట్రగ్రంథాలయ సంస్థ సంచాలకురాలు పి.పార్వతి సింగపూర్ వెళ్లి అక్కడి గ్రంథాలయాలను పరిశీలించనున్నారు. పఠనం అలవాటును బాల్యం నుంచే మనసు లోతుల్లోకి ఎక్కించేందుకు చర్యలు చేపట్టారు. చదువంటే పరీక్షలు, మార్కులే కాదు. నిరంతరం చదువుతూ ముందుకు ప్రయాణం సాగించడం. పుస్తకం తరగని సంపద. ఎంత సంపాదించామనే దాని కంటే ఎన్ని మంచి పుస్తకాలున్నాయనే ఆలోచనతో ఎదగాలి. చదువు నిరంతరం కొత్త విషయాలను నేర్పుతుంది.

సింగపూర్ చదువు ... తెచ్చింది గెలుపు

అభివృద్ధి చెందిన దేశాల్లో పుస్తక పఠనం జీవితంలో ఒక భాగంగా ఉంది. 'పుట్టడం చదవడం కోసమే' 'చదవడం పుట్టుక కోసమే' అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు సింగపూర్ ప్రజలు. సింగపూర్ ప్రజల గెలుపునకు వారి చదువే ప్రధానమని చెపుతారు అక్కడి పౌరులు. ప్రతి నిత్యం ప్రతి ఒక్క విద్యార్థి ఉదయం 7గంటల నుంచి 7.30 వరకు ఏదో ఒక మంచి పుస్తకం చదవాల్సిందే. అక్కడ పుస్తకం కోసం జనం గ్రంథాలయాల ముందు బారులు తీరి



సింగపూర్‌లో కుటుంబ గ్రంథాలయం

ఉంటారు. గ్రంథాలయాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. అక్కడి ప్రజలు చదువుతోనే సంపద, అభివృద్ధి, సమస్యల పరిష్కారం లభిస్తుందని నమ్ముతారట. అందుకే వారు అన్ని విధాలుగా విజయాలు సాధిస్తున్నారని చెబుతుంటారు. పుస్తకమే సమస్తమనేది వారి ఆలోచన. గత 30 ఏళ్లుగా చదవడమనే ప్రక్రియను ఒక ఉద్యమంగా చేస్తున్నారు. ఒక మంచి పుస్తకం 100 మంది మంచి స్నేహితులకు సమానమనే సూక్తిని నమ్ముతారు. దుకాణ సముదాయాల్లో తప్పనిసరిగా గ్రంథాలయం ఉండాలి. అలాగని నిర్మాణ సమయంలోనే ప్రభుత్వం ఒప్పందం తీసుకుంటుంది. ప్రతి గ్రంథాలయానికి 100 మంది వలంటీర్లు ఉంటారు. ఏడాదికి 3 వేల అంశాలను నిర్వహిస్తారు. గ్రంథాలయాలు అక్కడ ప్రజలకు దేవాలయాలు. మనం ఇస్తున్న ప్రాధాన్యం తెలిసిందే.

మన కార్యాచరణ ఇలా...

మంచి సమాజం కోసం పుస్తక పఠనం ఎంతైనా అవసరమనే విషయాన్ని గ్రహించారు మనవాళ్లు. అందుకే గ్రంథాలయ సంస్థ కమిషనర్, సంచాలకులు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తొలి ప్రయత్నంగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఈఆలోచనను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. వీటి కోసం ఉపాధ్యాయులు, గ్రంథాలయాధికారులతో సమీక్ష, సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నారు.

బాల్యం నుంచే పుస్తక పఠనం అలవాటు చేయాలి. తొలుత బొమ్మల కథలతో ప్రయాణం ఆరంభించాలి.

మన గ్రామానికి వెళదాం. మన గ్రంథాలయానికి వెళదాం. అనే నినాదాన్ని గ్రామం బయట ఉన్న వారిలో కలిగించాలి.

ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయడం. ప్రతి విద్యార్థి ఉదయం ఒక అర్ధ గంటపాటు తప్పనిసరిగా ఒక మంచి పుస్తకాన్ని చదివే ఏర్పాటు చేయడం. ఏ స్థాయి విద్యార్థులు ఏ పుస్తకాలు చదవాలనే విషయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం.

ప్రతి గ్రామంలోని గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడం. పిల్లల్ని, పెద్దలను సభ్యులుగా చేర్చి నిత్యం గ్రంథాలయానికి ఏదో ఒక సమయంలో వచ్చి పుస్తకాలు చదువుకునే విధంగా ఆసక్తి కలిగించడం. ఇందు కోసం వారికి ఇష్టమైన అంశాలపై పోటీలు నిర్వహించి, బహుమతులు ఇవ్వడం.. కథలు చెప్పడం, రచనలు చేయడం, వక్తృత్వం వంటి పోటీలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు.

గ్రామాల్లోని గ్రంథాలయాలను దత్తత తీసుకునేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు.

జిల్లా వ్యాప్తంగా పుస్తక పఠనాన్ని పెంచే నినాదాలు ప్రతి ఇంటా మార్మోగేలా చేయడం.

పాఠశాలలతో గ్రంథాలయాలను అనుసంధానం చేసి ఎక్కడికక్కడ ఉద్యోగులందరినీ సమాయత్తం చేయడం, జిల్లా స్థాయిలో ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం.

పాఠశాలల్లో, గ్రంథాలయాల్లో పుస్తక హుండీలు ఏర్పాటు చేస్తారు. తాము చదివిన పుస్తకాన్ని ఆహుండీలో వేస్తే వాటిని ఇంకొకరికి ఇస్తారు. దీనిని ఇప్పటికే కొన్ని చోట్ల అమలు చేసి మంచి ఫలితాలను సాధించారు.

ఉదయం పాఠశాలలో ప్రతిజ్ఞ సమయంలో ప్రతి పిల్లవాడి చేత పుస్తక పఠనం ప్రతిజ్ఞ చేయించాలి. 10వ తరగతి పూర్తి చేసే లోపు పాఠశాల గ్రంథాలయంలో ఉన్న అన్ని పుస్తకాలను చదివి వెళతాననే విధంగా నిత్యం ప్రతిజ్ఞ చేయాలి.

అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ బొకేలకు బదులుగా ఒక మంచి పుస్తకాన్ని ఇచ్చే విధంగా చర్చించి, అమలు చేయాలనేది ఆలోచన.

పాఠక బృందాలు

పాఠశాలల్లో పాఠక బృందాలు ఏర్పాటు. పిల్లల వైద్యశాలల్లో రీడింగ్ కార్నర్‌లు. ఆర్టీసీ, రైల్వే స్టేషన్లలో ఉచిత గ్రంథాలయాలు. ఇప్పటికే చిత్తూరులో ఈప్రయత్నం జరిగింది. దాతల సహకారంతో రీడింగ్ కార్నర్‌లు ఏర్పాటు చేయించడం.

తొలి విడతగా పోటీలు

పుస్తక పఠనంపై ఆసక్తిని కలిగించేందకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈపోటీల్లో విజేతలకు రూ.6 లక్షల బహుమతులను ప్రకటించారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయి. రాష్ట్రస్థాయికి ఎక్కువ మందిని, ఎక్కువ విభాగాల్లో పంపిన పాఠశాలకు రూ.50వేల ఖరీదు చేసే పుస్తకాలను బహుమతిగా ఇస్తారు. ద్వితీయ స్థానంలో నిలచే పాఠశాలకు రూ.25వేల పుస్తకాలు ఇస్తారు.

పుస్తకమే సమస్తం కావాలి



రీడింగ్ సొసైటీ లీడింగ్ సొసైటీ అవుతుందనే నమ్మకాన్ని మనమూ చేసి చూపుదాం. పిల్లల్ని ఒక చట్రంలో బంధిస్తున్నాం. ప్రతి విద్యార్థి తన చదువు పూర్తయి బయట ప్రపంచంలోకి అడుగిడే సరికి పరిపూర్ణమైన వ్యక్తిగా తయారు కావాలి. ఇటీవల సింగపూర్ ప్రతినిధులతో చర్చించాం. త్వరలో ఆ దేశంలో పర్యటించబోతున్నాం. పుస్తకమే సమస్తం కావాలి. ఆదిశగా అన్ని వనరులను, సహకారాలను ఉపయోగిస్తున్నాం.

పి.పార్వతి, రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ సంచాలకురాలు

గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా..

కేఎల్‌యూలో 29 నుంచి ఆవిష్కరణల సదస్సు

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం సహకారం

సదస్సు ముగింపునకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాక



ప్రచారకరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సోలమన్ డార్విన్, డాక్టర్ ఎల్.ఎస్.ఎస్.రెడ్డి, డాక్టర్ టి.ఉమామహేశ్వరరావు తదితరులు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి చేసే బృహత్తర పథకంలో భాగంగా కె.ఎల్.విశ్వవిద్యాలయం, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ నెల 29 నుంచి 3 రోజుల పాటు ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఫోరం ఛైర్మన్, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం బర్కలే హాస్ స్కూలు బిజినెస్ డైరెక్టర్ సోలమన్ డార్విన్ తెలిపారు. మంగళవారం గవర్నర్‌పేటలోని కేఎల్‌యూ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో 3 రోజుల పాటు జరిగే సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు. గ్రామాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రతి గ్రామంలో జీవన ప్రమాణాలు పెంపొందించే లక్ష్యంతో ఈ సదస్సును రూపొందించినట్లు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా మోరీ గ్రామంలో అమెరికన్ కంపెనీల సాయంతో జీవనప్రమాణాలు పెంపొందించారని ఇదే తరహాలో రాష్ట్రంలో 100 గ్రామాలను ఎంపిక చేసి స్మార్ట్ గ్రామాలుగా రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచన మేరకు ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కె.ఎల్. విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఎల్.ఎస్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ సదస్సు కోసం ఆరోగ్యం, వ్యవసాయం, యాజమాన్యం, రవాణా, విద్య, నైపుణ్యాభివృద్ధి, రక్షణ తదితర 8 అంశాలను ప్రాతిపదికగా చేసుకుని చర్చిస్తారన్నారు. ఈ సదస్సుకు 2300 దరఖాస్తులు రాగా వాటిలో 160 నూతన ఆవిష్కరణలను ఎంపిక చేశామన్నారు. వాటిలో నుంచి 30 వినూత్న ఆలోచనలను సదస్సుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. కేఎల్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ టి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 31న జరిగే సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల ప్రసంగాలు, సూచనలు ఉంటాయని తెలిపారు. అనంతరం సదస్సును ప్రచారకరపత్రాన్ని ఆవిష్కరించారు.

రాజధాని అభివృద్ధిపై సంక్షిప్త సందేశాలు

రైతులకు నివేదిస్తున్న సీఆర్‌డీఏ

మంగళగిరి, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి నిర్మాణంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిని ప్రభుత్వానికి భూములు ఇచ్చిన రైతులకు ఏపీ సీఆర్‌డీఏ ఎప్పటికప్పుడు సంక్షిప్త సందేశాల ద్వారా తెలియజేస్తోంది. తాజాగా పనుల వివరాలను 29 గ్రామాల్లోని 31,589 మంది రైతులకు సంక్షిప్త సందేశం ద్వారా రైతులకు వివరిస్తున్నారు. సీఆర్‌డీఏ నుంచి వచ్చిన సందేశాలను పరిశీలిస్తే రోడ్లు, అమరావతి నగరం, అధికారుల నివాసాల నిర్మాణం చేస్తున్నట్లు రైతులకు తెలిపారు. రూ.608 కోట్లతో అమరావతి నగరంలో శాసనసభ్యులు, అఖిలభారత సర్వీసు ఉద్యోగులైన ఐ.ఏ.ఎస్, ఐ.ఎఫ్.ఎస్. అధికారులు ఉండేందుకు 432 ఇళ్లు నిర్మిస్తున్నామని రైతులకు సమాచారం పంపారు. 18 అంతస్థుల్లో అపార్టుమెంట్ల నిర్మాణానికి ఏపీసీఆర్‌డీఏ టెండర్లు ఆహ్వానించిందని త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాథమిక 'ఫైల్ లోడ్ టెస్ట్' నిర్వహిస్తామని తెలిపారు. రూ.72లక్షలు ఈ పనులకు ఖర్చవుతుందని వివరించారు. తుళ్లూరు మండలం నేలపాడు గ్రామంలో సి.సి.రోడ్లు, డ్రెయిన్లను రూ.56లక్షలతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళగిరి రాయపూడి రోడ్డు మందడం గ్రామ సరిహద్దులో 11.70 కిలోమీటర్ల నుంచి 13 కిలోమీటరు వరకు పటిష్టపర్చటానికి ఏపీ సీఆర్‌డీఏ నిధులతో పనులు చేయించనున్నారు. ఈపనులకు రూ.7.5కోట్లు ఖర్చు చేస్తున్నట్లు రైతులకు సమాచారం ఇచ్చారు.

జ్యోతిసురేఖకు అభినందనలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విలువిద్య క్రీడాకారిణి, కేఎల్‌యూ విద్యార్థిని వెన్నం జ్యోతిసురేఖ ప్రతిష్ఠాత్మక అర్జున్ అవార్డును ఈనెల 29వ తేదీన దిల్లీలో అందుకుంటున్న నేపథ్యంలో కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. అవార్డును అందుకుని 30వ తేదీన జ్యోతిసురేఖ వస్తారని ఈ సందర్భంగా గన్నవరం విమానాశ్రయం నుంచి ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కేఎల్ విశ్వవిద్యాలయం క్రీడావిభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీ నాటికి న్యూదిల్లీ రావాల్సిందిగా లేఖ అందినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్యులు, అధ్యాపకేతర సిబ్బంది గన్నవరం విమానాశ్రయం నుంచి జరిగే స్వాగత ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. జ్యోతిసురేఖ అర్జున్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల కేఎల్‌ఈఎఫ్ అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాజాహరీన్, కులపతి డాక్టర్ రామ్మూర్తి, ఉపకులపతి డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఉమామహేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తంచేశారు.



మశకం... మహా ప్రమాదం

దోమలపై రూ.కోట్లలో ఖర్చు

ప్రాణాంతక వ్యాధులకు అవే కారకం

అప్రమత్తత.. చిన్నపాటి జాగ్రత్తలతో రక్ష

విజయవాడకు చెందిన వేణుగోపాల్ కుటుంబం అల్పాదాయ వర్గాలు నివశించే ప్రాంతంలోని బహుళ అంతస్తులో నివాసముంటున్నారు. మౌలిక వసతులన్నీ ఉన్న అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నా అక్కడ దోమల బెడద చాలా ఎక్కువ. కాలానుగత సీజన్‌లోనే కాకుండా ఏడాదంతా అక్కడ దోమలు ఉంటాయి. వాటి నిర్మూలనకు ఉపయోగించే అధునాతన పరికరాల్ని పిల్లల ఆరోగ్యరీత్యా వినియోగిస్తున్నారు. దోమల నిర్మూలన చర్యల రూపంలో ఆ కుటుంబానికి అవుతున్న ఖర్చు ఏడాదికి రూ.4 వేలు నుంచి రూ.6 వేలు. అదే సీజన్‌లో అయితే ఈ ఖర్చు అధికం. ఇలా నవ్యనగరిలో వేలాది కుటుంబాలు దోమల నివారణకు ఖర్చు చేస్తున్నాయి.

గుంటూరు జిల్లా పల్నాడులోని మారుమూల పల్లెలో నివాసించే శ్రీనివాసరావు రైతుకూలీ. వీరికి జూన్ నుంచి అక్టోబరు వరకు దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. మిగిలిన రోజుల్లో వాటి నిర్మూలనకు ఖర్చు చేయకపోయినా ఆ ఐదు నెలలకు సగటున నెలకు రూ.300 నుంచి రూ.400 వరకు ఖర్చు చేస్తారు. అలా ఆ కుటుంబం దోమలపై చేసే ఖర్చు ఏడాదికి రూ.1500 నుంచి రూ.3 వేలు వరకు ఉంటోంది. ఇలాంటి కుటుంబాలు నవ్యనగరిలో లక్షల్లో ఉన్నాయి.

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

గుంటూరు, కృష్ణా జిల్లాల్లో 18 పురపాలక సంఘాలు, రెండు నగర కార్పొరేషన్లు, రెండు నగర పంచాయతీలు ఉన్నాయి. పౌర సేవలకు అవి చేసే ఖర్చుల్లో పారిశుద్ధ్య నిర్వహణ ప్రథమంగా ఉంటుంది. అందులోనూ దోమల నిర్మూలనకు ఖర్చు రూ.లక్షలు అవుతుంది. ఒక్కో పురపాలక సంఘం ఫాగింగ్, బ్లీచింగ్, క్లోరినేషన్ అంటూ దోమల నిర్మూలనకు సగటున రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు చేస్తోంది. వైద్యఆరోగ్యశాఖ దోమల నిర్మూలనా చర్యలకు మండలానికి సగటున రూ.20 వేలు నుంచి రూ.50 వేలు వరకు ఖర్చు చేస్తుంది.



దోమలపై దండయాత్ర ప్రదర్శన.. (పాత చిత్రం)

అవగాహన కార్యక్రమాలకే పరిమితం

దోమలతో ప్రబలుతున్న ప్రాణాంతక వ్యాధుల కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం దోమలపై దండయాత్ర చేపట్టింది. గత నెల 1వ తేదీ నుంచి 15 వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఒక్కో మండలంలో ఈ కార్యక్రమానికి రూ.10 నుంచి రూ.50 వేల వరకు నిధుల్ని అవగాహన కార్యక్రమాలకే ఖర్చు చేశారు. విజయవాడలో సాంకేతికతతో దోమల నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్ల నిధుల్ని వెచ్చించనుంది.

మలేరియా, డెంగీ, విష జ్వరాలతో ఇప్పటికే రెండు జిల్లాల్లో 32 మంది వరకు మృత్యువాత పడ్డారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో మలేరియా బారిన పడి వందల మంది విలవిల్లాడుతున్నారు. విషజ్వరాలు, మలేరియా, డెంగీ, గన్యా కేసులు కూడా ఇప్పటికే 900కు పైగా నమోదయ్యాయి. ఇక సాధారణ జ్వరాలు, అతిసారం బారినపడి లక్షల మంది ఆస్పత్రులకు వెళ్లి వచ్చారు.



ఈ నివేదిక ఆందోళనకరం.. : లాన్సెట్ అనే సంస్థ నివేదిక ప్రకారం మనదేశంలో ఏటా దోమకు బలవుతున్న వారి సంఖ్య 2.05 లక్షల మంది. వీరిలో ఐదేళ్ళలోపు చిన్నారులు 55 వేల మంది, 5 నుంచి 14 ఏళ్లలోపు వారు 30 వేల మంది, 15 నుంచి 69 ఏళ్లలోపు వారు 1.20 లక్షల మంది ఉంటున్నారు. నవ్యనగరిలోనూ వందల మంది ఏటా దోమకారక వ్యాధులతో మరణిస్తున్నారు. ఇక ప్రాణాంతక వ్యాధులతో చేరి వైద్య సేవలకు చేస్తున్న ఖర్చు రూ.లక్షలు దాటుతోంది. ఒకసారి ఆస్పత్రికి వెళ్లి వస్తే రూ.50 నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చవుతున్నాయి. ఈ నగదు సంపాదించేందుకు ఒక రైతు కుటుంబం 10 నుంచి 20 ఏళ్ల కష్టపడాల్సి ఉంటుంది.

ఫ్రాన్స్ ఆదర్శం

దోమకారక మరణాల్ని గణనీయంగా తగ్గించడంతో పాటు దోమల నిర్మూలనలో ఫ్రాన్స్ దేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోంది. ఈ దేశం అనుసరించే పద్ధతుల్ని అన్ని దేశాలు పాటిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) దోమలు, కీటక జనిత మరణాల్ని తగ్గించేందుకు ఎన్నో చైతన్య కార్యక్రమాల్ని చేపడుతోంది.

ఏటా రూ.100 కోట్లకు పైగా...



ఒక చిన్న దోమ అందరిని గడగడలాడిస్తోంది. నవ్యనగరిలోని రెండు జిల్లాల్లో నివశించే సుమారు 30 లక్షల కుటుంబాలతోపాటు ప్రజలకు సేవలందించే స్థానిక సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు దోమల నిర్మూలనకు చేస్తున్న ఖర్చు ఏడాదికి సుమారు రూ.100 కోట్లు దాటుతోంది. ఇందులో సగం ప్రజల నుంచే కాగా మిగిలినది కూడా ప్రజాధనం నుంచే ప్రభుత్వం వెచ్చిస్తోంది. ఒకప్పుడు దోమలు వర్షాలు మొదలవ్వగానే విజృంభించేవి. ఇప్పుడు ఏడాదంతా ఉంటూ వర్షాకాలంలో ఉద్ధృతమవుతున్నాయి. ఆదివారం ప్రపంచ దోమల దినోత్సవం. ఈ సందర్భంగా మకశం చేసే మహా ప్రమాదం.. వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరికిస్తే..

అప్రమత్తతే కీలకం.. చిన్నపాటి జాగ్రత్తలతో రక్ష : వ్యక్తిగత.. పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమల నిర్మూలన సాధ్యమవుతుంది. పల్లెలు, పట్టణాలు స్వచ్ఛభారత్ లక్ష్యాల్ని అందుకుంటే దోమలకు ఎక్కడా చోటుండదు. ఇంట్లో, పరిసరాల్లో నీటి నిల్వలు, తాగేసి పడేసిన కొబ్బరి బొండాలు, టైర్లు లేకుండా చూసుకోవాలి. దోమలు కాల్వల్లో పెరగకుండా ఉండేందుకు మడ్డి ఆయిల్, కిరోసిన్ పోయాలి. ఇంటి కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి పరిసరాల్లో దోమల్ని ఇంట్లోకి రాకుండా చేసే మొక్కల్ని పెంచుకోవచ్చు. మస్కిటో కాయిల్స్‌కు రూ.వేలు ఖర్చుచేసే కంటే రూ.150 నుంచి రూ.300 ల్లోపు లభించే నాణ్యమైన దోమతెరను కొనుగోలుచేసి అందరూ వాడటం ప్రయోజనకరం. రాష్ట్ర ప్రభుత్వం బాలింతలకు అందజేసే బసవతారకం కిట్‌లో దోమతెరను అందజేస్తుంది. దోమకారక వ్యాధుల బారిన పిల్లలు పడకుండా ఉండేందుకు దోమతెరల్ని వాడటంతో వారంలో ఒకరోజు వాటి నిర్మూలనకు అవసరమైన చర్యలు చేపట్టడం ఉత్తమం.

మళ్లీ కల్తీకారం కలకలం

సత్తుపల్లిలో గుట్టు రట్టు

గుంటూరు నుంచి ముడిసరకు



కారపు పొడిని పరిశీలిస్తున్న ఆహార తనిఖీ, పోలీసు అధికారులు

ఈనాడు, ఖమ్మం - సత్తుపల్లి, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నకిలీ పాస్‌పుస్తకాల వ్యవహారం ఇంకా సద్దుమణగకముందే మరో నకిలీ బాగోతం బయటపడింది. పట్టణాన్ని అడ్డాగా మార్చుకొని కొన్ని నిత్యావసర వస్తువులు కల్తీ చేస్తున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. కారం, పసుపు, నూనె వంటి వాటిని కల్తీ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. స్వల్పకాలంలో ధనార్జనే ధ్యేయంగా వ్యాపారులు కల్తీలకు తెరతీస్తున్నారు. సత్తుపల్లిలోని ఓ కారం తయారీ మిల్లుపై పోలీస్ టాస్క్‌ఫోర్స్ ఇటీవల దాడి చేసి మిల్లును సీజ్ చేసింది. తల్లాడ, కల్లూరు తదితర ప్రాంతాల్లోనూ నకిలీ ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు ఉన్నట్లు సమాచారం. వాటిపైన నిఘా పెంచి దాడులు చేస్తేనే వీటికి కళ్లెం పడుతుంది.

గుంటూరు నుంచి ముడిసరకు..

సత్తుపల్లి తదితర ప్రాంతాల్లో తయారు చేస్తున్న నకిలీ కారం, పసుపు, నూనెకు సంబంధించిన ముడిసరకు ఏపీలోని గుంటూరు నుంచి వస్తున్నట్లు సమాచారం. సత్తుపల్లి పట్టణానికి సమీపంలోనే ఏపీ సరిహద్దు ఉండటం, విజయవాడ మీదుగా గుంటూరుకు వెళ్లి కావాల్సిన ముడిసరకును తీసుకువస్తున్నారు. సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు తదితర మండలాల్లో తయారు చేస్తున్న నకిలీకారంలో 50 శాతం ముగ్గు(ముంగిళ్లలో ముగ్గులు వేసే సుద్ద), మరో 50 శాతం అసలు కారం కలుపుతున్నారు. దీనికి కొన్ని రంగులు కలుపుతున్నారు. సుద్ద, కారం పొడి రెండు కూడా కలిసిపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ మాదిరి వ్యవహారానికి శ్రీకారం చుడుతున్నారు. ఇక వ్యాపారులు ఉపయోగిస్తున్న 50 శాతం కారం పొడి కూడా నాసిరకమే. తొడిమెలు, తాలు మిర్చి తదితరం వాటిని కూడా మిరప పొడి చేయడానికి వినియోగిస్తున్నారు. తాలు మిర్చి, మంచి మిర్చి కలపడంతో అన్నీ కలిసిపోతున్నాయి. దాంతో కిలో కారం తయారు చేసే వ్యాపారికి సుమారు రూ.60 నుంచి రూ.70 వరకు గిట్టుబాటు అవుతుంది. ఊహించని లాభాలు వస్తుండడంతో కల్తీ వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తున్నారు. దీంతోపాటు నూనె, పసుపు కూడా కల్తీ చేస్తున్నారు. సుద్దలో అసలు పసుపు కొంత భాగం కలిపి మార్కెట్‌కు తరలిస్తున్నారు.

రవాణా ఎలా?

సత్తుపల్లి కేంద్రంగా తయారు చేస్తున్న నకిలీ కారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతోపాటు ఏపీలోకి కూడా వెళ్తోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి, తల్లాడ, వైరా, ఏన్కూరు, కొణిజర్ల, ఖమ్మం తదితర ప్రాంతాల్లో వీరికి సంబంధించిన దుకాణాలున్నాయి. ఆయా చోట్ల సరకు అయిపోయిందనగానే రవాణా చేసేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట, అశ్వారావుపేట తదితర మండలాలతోపాటు ఏపీలోని జంగారెడ్డిగూడెంలోనూ కొన్ని దుకాణాలలో సత్తుపల్లిలో తయారు చేసిన కారం ఆనవాళ్లు ప్యాకెట్లు దర్శనమిస్తున్నాయి. మిగతా బ్రాండెడ్ ధరల కారం కంటే నకిలీ కారం కనిష్ఠంగా రూ.50 వరకు ధర తక్కువకు లభిస్తుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజానీకం సదరు కారం వినియోగించడానికి మొగ్గుచూపుతున్నారు.

అందమైన ప్యాకింగ్‌లు..

నకిలీ కారం, పసుపు తదితర ఆహార ఉత్పత్తులకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేకుండా సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ తదితర ప్రాంతాల్లో తయారీకి ఉపక్రమించారు. వివిధ రకాల పేర్లను ఉపయోగిస్తున్నారు. వాటి ప్యాకెట్లు విజయవాడ, గుంటూరు నుంచి తీసుకువస్తున్నారు. సత్తుపల్లిలోని ఓ ఇంటిలో కొన్ని వేల సంఖ్యలో కారం, పసుపు పేరుతో ఉన్న ఖాళీ ప్యాకెట్లు కట్టలను గుర్తించారు. సదరు గదిని సీజ్ చేశారు. తయారు చేసిన కారంను సదరు ప్యాకెట్లలో నింపి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఆ పదార్థం ఏమిటీ?

జిల్లా ఆహార తనిఖీ అధికారి చంద్రశేఖర్, సత్తుపల్లి ఎస్.వసంత్‌కుమార్ తదితర బృందం సత్తుపల్లిలోని ఓ ఇంటిలో మంగళవారం తనిఖీలు చేశారు. ఈసందర్భంగా కొన్ని మూటలుగా చేసి పెట్టిన ఆహార పదార్థం గుర్తించారు. పాలిథీన్ సంచుల్లో దీనిని నింపారు. పలుమార్లు ఇది ఏమిటీ? అని అడిగినా సదరు కారం మిల్లు యజమాని చెప్పకపోవడం గమనార్హం. సదరు పదార్థం ఏమిటన్నదీ తెలియాల్సి ఉంది. ఎరుపు రంగులో చాలా తేలికగా ఉన్న ఆ పదార్థం ఏమిటీ? ఎక్కడ నుంచి తెచ్చారు? అన్న విషయం శేషప్రశ్నగా మిగిలింది.

ప్రయోగశాలకు నమూనాలు

సత్తుపల్లిలో కల్తీ కారం, పసుపు తయారు చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు తనిఖీలు చేశాం. నమూనాలు సేకరించి హైదరాబాద్‌లోని పరిశోధన కేంద్రానికి పంపిస్తాం. అక్కడ నుంచి నివేదిక రాగానే తదనుగుణంగా చర్యలు తీసుకుంటాం. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసినట్లు రుజువైతే జరిమానా, జైలు శిక్ష ఉంటుంది. ఒక్కోసారి రెండు కూడా పడొచ్చు. **- చంద్రశేఖర్, జిల్లా ఆహార తనిఖీ అధికారి**

ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

వెలగపూడి(తుళ్ళూరు),న్యూస్‌టుడే: ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పర్యటన ఏర్పాట్లను వైద్యఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ పరిశీలించారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయం వద్ద ఏర్పాటు చేస్తున్న వేదికను మంత్రి డా.కామినేని శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పరిశీలించారు. సభాప్రాంగణాన్ని, హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటులేకుండా ఉండాలని అధికారులకు మంత్రి శ్రీనివాస్ సూచించారు. కలెక్టరు కోన శశిధర్, రూరల్ ఎస్పీవెంకటఅప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి డా.కామినేని శ్రీనివాస్ తదితరులు

తక్కువ స్థలం.. ఎక్కువ ఫలం!


ప్లాస్టిక్ డబ్బాల్లో పెరుగుతున్న మొక్కలు

- 'ఎయిర్ ప్రూనింగ్' విధానంలో మొక్కల పెంపకం
- డబ్బాలు, మట్టి కుండలు వినియోగం

మైలవరం, న్యూస్‌టుడే

మీకు ఇంట్లోనే మొక్కలు పెంచుకోవాలని ఉందా.. కొద్దిపాటి స్థలంలో కూరగాయలు పండించాలనుకుంటున్నారా... అయితే వెంటనే ఖాళీ శీతల పానీయాలు, ప్లాస్టిక్ డబ్బాలు, మట్టి కుండలు సిద్ధం చేసుకోండి. వాటిల్లో కూరగాయలే కాదు ఏకంగా తోటల్లో నాటుకోవటానికి మొక్కల్ని నర్సరీలా పెంచుకోవచ్చు. తక్కువ సమయంలో ఎక్కువగా పెరిగే మొక్కల్ని తయారు చేసుకోవచ్చు. అదే 'ఎయిర్ ప్రూనింగ్' విధానం. ఇప్పటికే పాశ్చాత్య దేశాల్లో మొక్కల పెంపకానికి ఈ పద్ధతిని వినియోగిస్తున్నారు. రాష్ట్రంలోని పలు నర్సరీల్లో అనుసరిస్తున్నారు. మైలవరం అటవీశాఖ రేంజి అధికారి ఫిరోజ్ ఇప్పటికే ఈ విధానంలో పలు రకాల కలప జాతి మొక్కల్ని పెంచుతున్నారు.

వేరు వ్యవస్థే ఆధారం

సాధారణంగా ఒక మొక్క పూర్తిగా ఎదగాలంటే వేరు వ్యవస్థ బాగుండాలి. లోపల మట్టి పటిష్టంగా ఉండాలి. అప్పుడే గాలి సోకకుండా పెరుగుదల బాగుంటుంది. అయితే మొక్క పూర్తి స్థాయిలో మట్టిలో ఉంటుంది కనుక వేరు ఎంతగా పెరిగినా భూమి లోపలే ఇమిడి ఉంటుంది. కానీ ఎయిర్ ప్రూనింగ్ విధానంలో మొక్కల్ని డబ్బాల్లో కానీ, మట్టి కుండల్లో కానీ మట్టి నింపుతారు. అలా నింపిన మట్టిలోనే మొక్క లేదా విత్తనం ఉంచి పెరుగుతున్న వేరు వ్యవస్థ బయటకు వచ్చేలా చేస్తారు. దాని కోసం వినియోగించే ప్లాస్టిక్ డబ్బాలకు, మట్టి కుండలకు మట్టి వేయటానికి ముందుగానే, అడుగు భాగంలో కావాల్సిన మేరకు రంధ్రాలను చేస్తారు.


శీతల పానీయాల సీసాల్లో మొక్కలు

99 శాతం వేర్లు లోపలే.. రంధ్రాలు వేసిన డబ్బాల్లో మొక్కని పెంచడం ద్వారా వేరు వ్యవస్థ కూడా బాగా అల్లుకుంటుంది. మొక్క పెరిగే కొద్దీ పెరిగే వేర్లు లోపల ఇమడ లేక రంధ్రాల ద్వారా బయటకు వస్తాయి. అలా బయటకు వచ్చిన వేరు వ్యవస్థకు గాలిసోకితే, తాను నిర్వీర్యం అవుతానన్న ఆందోళనలో లోపలే వేరు మరింత అధికంగా అల్లుకుంటుంది. దాని ద్వారా కొద్ది స్థలంలోనే వేరు వ్యవస్థ మొత్తం గుండ్రంగా అల్లుకోవటంతో మొక్క మరింత పటిష్టంగా ఉంటుంది. తక్కువ స్థలంలో, బలంగా పెరిగే మొక్క నుంచి ఎక్కువ ఫలం రావటానికి అవకాశం కలుగుతుంది. ఈ విధానంలో 99 శాతం వేర్లు లోపలే ఉంటాయి. ఒక్క శాతం వేర్లు మాత్రమే రంధ్రాల ద్వారా బయటకు వస్తాయి.

ప్రయోజనం.. కోరుకున్న మొక్కల్ని ఒకేసారి భూమిలో నాటడం కంటే, ఈ విధంగా డబ్బాలో పెంచిన అనంతరం ఎక్కడ కావాలంటే అక్కడ నాటుకోవచ్చు. పైగా కూరగాయల మొక్కల్ని పెంచుకుని, ఎక్కడైనా వేలాడదీసుకోవచ్చు. ఇంటి అవసరాలను తీర్చుకోవటంతో పాటు విలువైన మొక్కల్ని నర్సరీ తరహాలోనే పెంచుకోవటానికి ఆస్కారం కలుగుతుంది.

చక్కటి పద్ధతి - ఎస్కే.ఫిరోజ్, మైలవరం అటవీ రేంజి అధికారి



ఏడాది క్రితం ఈ విధానాన్ని నా స్నేహితుల ద్వారా తెలుసుకున్నాను. వారి వద్ద తయారు చేసిన డబ్బాల్లో ఉన్న పలు రకాల కూరగాయల మొక్కల్ని తెచ్చి ఇంటిలో వేలాడదీసి పెంచాను. ఆ విధానం గురించి పూర్తిగా తెలుసుకుని ప్రస్తుతం విలువైన కలప జాతి మొక్కల్ని నాటాను. టేకు కంటే అధిక విలువ గల మహాగొని, మైక్రోఫిలా వంటి మొక్కల్ని తెప్పించి శీతల పానీయాల డబ్బాల్లో నాటాను. అడవిబాదం మొక్కల్ని పెంచుతున్నాను. ఇళ్లల్లో కూరగాయల్ని సైతం పెంచుకోవచ్చు.

ప్రకృతి.. ప్రయోజనం

- పర్యావరణహిత గణపతి వినియోగంపై వినూత్న ప్రచారం
- విద్యాసంస్థల్లో సదస్సులు, ప్రదర్శనలు
- విస్తృత అవగాహన కల్పిస్తున్న యువ స్వచ్ఛంద సంస్థ





ప్రదర్శన నిర్వహిస్తున్న సభ్యులు, విద్యార్థులు

ఈనాడు, అమరావతి

విజయవాడ కేంద్రంగా ప్రయోజ్ స్వచ్ఛంద సంస్థను ఏడాదిన్నర కిందట ప్రారంభించారు. ఫేస్‌బుక్ వేదికగా ఓ గ్రూపును ప్రారంభించి.. సమాజ సేవకు సై అనే యువతను ఒకే దగ్గరకు చేర్చారు. ప్రస్తుతం 50 మంది ఆసక్తి ఉన్న యువత ఈ సంస్థలో చేరారు. వారంతా కలిసి.. పర్యావరణహిత మట్టి గణపతి వినియోగం పెంచేందుకు ప్రచారం చేస్తున్నారు. విద్యాసంస్థలే లక్ష్యంగా ప్రయోజ్ విస్తృత ప్రచారం చేస్తోంది. నగరంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటిలోనూ అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు. తాజాగా వారం కిందట 500 మంది విద్యార్థులతో కలిసి బందరు రోడ్డులో భారీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. విజయవాడ నగరానికి చెందిన మణి పోలవరపు ఈ సంస్థను స్థాపించారు. తర్వాత ఒక్కొక్కరుగా ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు చేరి.. మణితో కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.

ఆగస్టు ఒకటి నుంచి..

మట్టి గణపతి విగ్రహాలపై ఆగస్టు ఒకటి నుంచి ప్రయోజ్ సంస్థ నగరంలోని రోజుకో ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. బృందాలుగా ఏర్పడి ప్రజలు ఎక్కువగా సంచరించే షాపింగ్‌మాల్స్, కూడళ్లలో అవగాహన కల్పిస్తున్నారు. మట్టిబొమ్మల వినియోగం పెంచాలంటే భవిష్యత్తు తరాలే కీలకమని గుర్తించి విద్యాసంస్థలతో కలిసి ముందుకు సాగుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలకు చెప్పే పరిస్థితి పోయి.. ఇప్పుడు పిల్లలే వారికి చెప్పాల్సిన అవసరం వచ్చిందని నినదిస్తున్నారు. ఫ్లకార్డులు, బ్యానర్లను తయారుచేసి నగరంలో ఎక్కడికక్కడ అవగాహన పెంచుతున్నారు. ఆదివారం జరిగే హ్యాపీ సండేలోనూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రసాయనాల మిళితమైన ప్లాస్టరాఫ్ పారిస్ బొమ్మలను వినియోగించడం వల్ల నీటిలో ఉండే జీవరాశులే కాకుండా.. వాటిని తాగే ప్రజలూ అనారోగ్యం పాలై.. ఆర్థికంగా చితికి పోతున్నారనే విషయాన్ని గుర్తించాలంటూ వివరిస్తున్నారు. ఇది సమాజానికి ఏ రకంగానూ ప్రయోజనకరం కాదని గుర్తు చేస్తున్నారు.

ఫేస్‌బుక్ వేదికగా...

ప్రకృతికి తీవ్ర విఘాతం కలిగించే.. ప్లాస్టరాఫ్ పారిస్ రంగుల బొమ్మలపై తీవ్ర స్థాయిలో పోరాడాల్సిన సమయం ఇదని ప్రయోజ్ సభ్యులు యువతను మేల్కొలుపుతున్నారు.



మట్టి విగ్రహాలు వినియోగించాలంటూ ఫ్ల కార్డుల ప్రదర్శన

యువత ఎక్కువగా గడిపే ఫేస్‌బుక్‌లో దీనికోసం ప్రత్యేక పేజీని ఏర్పాటు చేసి.. దానిలో మట్టి గణపతి ప్రతిమలకు మద్దతు తెలిపే వారి సెల్ఫీలను ఉంచుతున్నారు. ఎక్కడికక్కడ రహదారుల పక్కన ఫేస్‌బుక్ సెల్ఫీ కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్ల వద్ద సెల్ఫీలు దిగి.. వాటిని సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇది యువతకు బాగా చేరువవుతోంది. పందిళ్ల వారితోనూ మాట్లాడి.. వారిలోనూ మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఏడాది నగరంలోని 20 పందిళ్ల వారిని ఒప్పించారు. వాళ్లంతా మట్టి బొమ్మలను ఈ ఏడాది ఏర్పాటు చేస్తున్నారు. వినయ్ విస్సమ్‌శెట్టి, ప్రసాద్ పోరిపిరెడ్డి, హమీద్, ఎం.డి.సాజిద్, ఆలపాటి మానస, అంజి బుద్ధా, లోచన పువ్వుల, నవీన్ అడుసుమిల్లి, శ్రావణ్‌కుమార్, సాయికుమార్.ఎ, సాయికుమార్ తవ్వ.. తదితరులంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు కూడా వీరంతా కృషి చేస్తున్నారు. దీపావళి సమయంలో మట్టి ప్రమిదలు వాడాలని సూచిస్తున్నారు. పండుగ ఏదైనా.. ప్రకృతికి మేలు చేయాలే తప్ప.. హానికరంగా ఉండకూడదనేది ప్రయోజ్ సభ్యుల ఏకైక లక్ష్యం.



మొక్క దగ్గరే నిమజ్జనం

ఇళ్లలో గణపతి ప్రతిమలను వంద శాతం మట్టివే వాడాలని, వాటిని ఇంటిలోని మొక్క వద్దే నిమజ్జనం చేయాలని గత ఏడాది నుంచి ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల మొక్కకు సారం పెరిగి.. వేడుకకు అసలైన అర్థం వస్తుందని సూచిస్తున్నారు. ఈ ఏడాది పలు ప్రాంతాల్లో మొక్క.. మట్టి గణపతి పద్ధతిపై అవగాహన కల్పిస్తున్నారు. ఇళ్లలో పూజలు చేసిన తర్వాత పూలు, ఇతర సామగ్రిని తీసుకెళ్లి చెరువులు, నదిలో వేయొద్దనే ప్రచారం కూడా చేస్తున్నారు. పూలు, పూజా సామగ్రిని తీసుకెళ్లి ఏదైనా చెట్టు మొదలు వద్ద తవ్వి వేసేయాలని సూచిస్తున్నారు. ఇవి కేవలం రోజుల వ్యవధిలోనే సారవంతమైన ఎరువుగా మారిపోతాయని చెబుతున్నారు. మట్టివి వాడండని సూచించడమే కాదు. తమవంతుగా రెండు వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. వాటిని బెంజిసర్కిల్ వద్ద వినాయకచవితికి ముందురోజు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పెనమలూరులో మట్టి విగ్రహాలను తయారు చేయిస్తున్నారు.

నా వంతుగా ముందడుగు వేశా

– మణి పోలవరపు, ప్రయోజ్ వ్యవస్థాపకుడు



ప్రకృతిని పరిరక్షించుకోకుంటే భవిష్యత్తు తరాలకు బతుకే ఉండదు. అందుకే.. నా వంతుగా నేను ముందుడుగు వేయాలని ప్రయోజ్‌ను స్థాపించాను. పలువురు యువత ముందుకొచ్చి మాతో కలిసి సాగుతున్నారు. ప్రకృతికి విఘాతం కలిగించే అన్ని అంశాలపైనా మేం పోరాటం చేస్తాం. అందరం కలిసి మట్టి ప్రతిమలనే వినియోగిస్తే.. మనకు వేడుక, జీవరాసులకు హాని కలిగించకుండా చేయవచ్చు. ఇదే విషయాన్ని మేం అందరికీ తెలియజేయాలని ప్రయత్నిస్తున్నాం.

అందరి బాధ్యత

– వల్లభనేని ప్రత్యూష, ప్రయోజ్ ఉపాధ్యక్షురాలు



ప్రయోజ్ కార్యక్రమాలు నచ్చి నేనూ చేరాను. ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ఏ ఒక్కరిదో కాదు. ఇది అందరి బాధ్యత అందుకే ప్రయోజ్ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా నేను తప్పక పాల్గొంటాను. ప్రస్తుతం గుంటూరులో ఉంటున్నా.. ఏ సమాజహిత కార్యక్రమమైనా వచ్చి వెళుతుంటాను. ఇది నా బాధ్యతగా భావించి.. సహకారం అందిస్తున్నాను. యువత అంతా ఒక్కటిగా కదిలితే సాధించలేని ఏదీ లేదు. అందుకే విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నాం.

జలకాలాట ఇదిగో బాట

కృష్ణాతీరం వేదికగా జలక్రీడల్లో శిక్షణ

భవానీపురం, న్యూస్‌టుడే

కృష్ణా నదీ తీరం జలక్రీడలకు వేదికవుతోంది. విద్యార్థులు, యువతకు జలక్రీడల్లో శిక్షణ ఇచ్చి పోటీలకు పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వాస్తవానికి జల క్రీడలంటే తెలియని వారే ఎక్కువమంది ఉంటారు. ఆసక్తి ఉన్నా ప్రోత్సాహం లేక ఇన్నాళ్లు మరుగున పడినవారు ఎందరో. ఇప్పుడు విజయవాడ కేంద్రంగా జలక్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సిద్ధమైంది. కృష్ణానది వేదికగా యువతకు శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

పోలీసులే క్రీడాకారులు...

ఇప్పటి వరకు జలక్రీడల్లో పోలీసు శాఖకు చెందిన వారే క్రీడాకారులుగా ఉన్నారు. వారే ఆయా విభాగాల్లో శిక్షణ పొంది రాష్ట్రం తరుపున జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారు. పోలీసు శాఖలోని కానిస్టేబుళ్లు రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏపీలో ఇప్పుడిప్పుడే సాధారణ యువతకు ఈ రంగంపై అవగాహన కల్పించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. గతంలో హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేవారు. రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ కేంద్రంగా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రంగంలోని క్రీడాకారులు జల క్రీడలపై అవగాహన కల్పించేందుకు పున్నమిఘాట్ వేదికగా ప్రదర్శన ఇచ్చారు.


సాధనలో క్రీడాకారులు

ప్రత్యేక క్లబ్‌లు..

జలక్రీడలకు తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాద్, కరీంనగర్‌ల్లో ప్రత్యేకంగా క్లబ్‌లు కూడా ఉన్నాయి. కొందరు ఔత్సాహికులు అందులో శిక్షణ పొందుతున్నారు. వారాంతపు రోజుల్లో వారంతా కలిసి సాధన చేస్తారు. సాధారణ రోజుల్లో ఒక హాబీగా సాధన చేస్తుంటారు. విద్యార్థులు కూడా ప్రత్యేకంగా శిక్షణ తీసుకోవచ్చు. ఈ క్రీడలకు ఉపయోగించే బోట్లు కూడా తక్కువ బరువు కలిగి ఉంటాయి. మోసుకుంటూ వెళ్లిపోవచ్చు. నగరానికి విశాలమైన నదీతీరం ఉన్న దృష్ట్యా ఔత్సాహికులు, విద్యార్థులు శిక్షణ పొందవచ్చు. ఒక హాబీగా కూడా ఉపయోగపడుతుంది. శిక్షణ పొందటం ద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుందని, శరీరం ధృడంగా మారుతుందని, చక్కటి వ్యాయామంగా ఉపయోగపడుతుందని క్రీడాకారులు చెబుతున్నారు.

20 మంది చొప్పున అవకాశం

ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేస్తున్న వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా కెనొయింగ్, కయాకింగ్, రోయింగ్, సెయిలింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కో విభాగంలో 20 మందిని ఎంపిక చేసి శిక్షణ ఇస్తారు. విద్యార్థులకు శిక్షణ, వసతి, భోజనం సదుపాయాలను కల్పించనున్నారు. ప్రతి రోజు నిర్ణీత వేళల్లో శిక్షణ ఇచ్చి పోటీల్లో పాల్గొనేలా తర్ఫీదు ఇస్తారు. కొన్ని రోజుల్లోనే అకాడమీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ జలక్రీడలపై యూత్ సర్వీసెస్, స్పోర్ట్స్ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లుగా క్రీడా అధికారులు చెబుతున్నారు.


చిన్నారులూ నేర్చుకోవచ్చు

శిక్షణకు సిద్ధం

– టి.నాగబాబు, శిక్షకుడు



ఒకప్పుడు జల క్రీడల్లో క్రీడాకారుడిగా ఉన్న తాను ఇప్పుడు కోచ్‌గా శిక్షణ ఇస్తున్నాను. జాతీయ స్థాయిలో ఒక బంగారు పతకం, మూడు వెండి, 3 రజత పతకాలను సాధించాను. ఎనిమిది జాతీయ క్రీడల్లో పాల్గొన్నాను. ఏపీలో ఎక్కువ మంది ఈ క్రీడలపై అవగాహన లేదు. పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులెవరికైనా ఆసక్తి ఉంటే శిక్షణ అందించేందుకు సిద్ధం. మన రాష్ట్రం తరపున పోటీ చేస్తున్న క్రీడాకారులకు కూడా శిక్షణ ఇస్తున్నాను.

ఆసక్తితో వచ్చా

– నీలకంఠేశ్వర్, కానిస్టేబుల్, తిరుపతి



తిరుపతిలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాను. జలక్రీడలపై ఆసక్తితో ఈ రంగంలోకి వచ్చాను. గత ఏడాదిన్నరగా శిక్షణ పొందుతున్నాను. జాతీయ స్థాయిలో పోటీల్లోను రాష్ట్రం తరపున పాల్గొన్నాం. పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఈ క్రీడల్లో రాష్ట్రానికి పతకాలు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నా.



కెనోయింగ్: పడవపై ఒక మోకాలును మడిచి చేతులతో పడవను ముందుకు తీసుకుని వెళ్లటం. పెడల్స్(తెడ్డు) సాయంతో పడవ ముందుకు వెళ్తుంది. క్రీడాకారులు ఒక సారి తెడ్డును ఉపయోగిస్తే మూడు మీటర్లు పడవ ముందుకెళ్తుంది. 200 మీ, 500 మీ, వెయ్యి మీటర్ల విభాగాల్లో పోటీలు జరుగుతాయి. సింగిల్, డబుల్స్, నలుగురు కలిసి పోటీల్లో పాల్గొంటారు. తక్కువ సమయంలో లక్ష్యానికి చేరిన వారిని విజేతలుగా ఎంపిక చేస్తారు.



కయాకింగ్: క్రీడాకారులు పడవలో కూర్చుని పెడల్(తెడ్డు) సాయంతో పడవను ముందుకు నడపటం. ఒక సారి తెడ్డు ఉపయోగిస్తే పది మీటర్ల మేర పడవ ముందుకు వెళ్తుంది. 200 మీటర్లు, 500 మీటర్లు, వెయ్యి మీటర్ల విభాగంలో పోటీలు ఉంటాయి. సాధారణంగా వెయ్యి మీటర్ల మేర లక్ష్యాన్ని నాలుగు నిమిషాల్లో చేధిస్తారు.



రోయింగ్: పడవలో కూర్చున్న క్రీడాకారులు తెడ్డును వెనక్కి నెడుతూ పడవను వెనక్కి తీసుకుని వెళ్లాలి. తెడ్లు కూడా పడవకు అమర్చి ఉంటాయి.

సెయిలింగ్: తెరచాప కలిగిన పడవను ముందుకు తీసుకుని వెళ్లడం. గాలి శక్తిని ఉపయోగించి పడవను ముందుకు తీసుకు వెళ్లాలి. ఇవన్నీ ఒలంపిక్స్, జాతీయ, అంతర్జాతీయ జలక్రీడలుగా గుర్తింపు పొందాయి.



శిలాతోరణం!

నాడు



విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయం అభివృద్ధి పనుల్లో భాగంగా అర్జునవీధికి అటుఇటుగా శిలా తోరణాన్ని కడుతున్నారు. అనుమతి తీసుకోకుండా పురావస్తు శాఖకు చెందిన అక్కన్న మాదన్న గుహల ముందు నుంచి నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో ఆ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం ఉన్నతాధికారుల వరకు వెళ్లింది. స్పందించిన దుర్గగుడి అధికారులు గుహల ముందు నిర్మించిన కట్టడాన్ని తొలగించి వేశారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పనులు చేపట్టడం వల్ల దుర్గమ్మ సొమ్ము వృథా అయిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– ఈనాడు, విజయవాడ

నేడు



EENADU CLASSIFIEDS

AUTOMOTIVE



BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 98483 43452.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. ✆ 88972 67259.

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

EDUCATION

ప్రభాస్ కాలేజ్ VJA: Distance లో BA, B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV. ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్ Dec-2017 ✆ 2532525, 94418 02525.

COACHING CENTRES

Inter//Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HOME NEEDS

PEST CONTROL

సాయిబాలాజీ పెస్ట్‌కంట్రోల్ 20 సం॥ అనుభవంతో 6 సం॥ గ్యా॥ వాసనలేని, మరకలు పడని ISI కెమికల్స్. ★ అతితక్కువ ఖర్చుతో. ✆ 98668 92968, 89853 51383.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

PERSONAL CLASSIFIEDS

LOST

I am Pandraju Ramakumari D/o P. Chandra Sekhar Rao, D.No. 58-3-3, Atchamma St., Patamata, Vijayawada. I Lost my 10th Class Original Marks List at Patamata. Year Passing 1998, DOB: 10-6-1982. ✆ 91600 77201, 99855 04006.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

REAL ESTATE

L&T హైటెక్ సిటీ వెనుక 150, 285 చ.గ.ల్లో ఇండిపెండెంట్, డ్యూప్లెక్స్ హౌస్‌లు మరియు 36 లక్షలుకే 2 BHK ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్స్. బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 88856 82299.

పటమట NSM స్కూల్‌కి అతిదగ్గర్లో ఫుల్లీ ఫర్నిష్డ్, 3 BHK ఫ్లాట్స్ మరియు 100 చ.గ.లు ప్లాట్లు అమ్మబడును. ✆ 74161 61515.

FLAT FOR SALE

35 లక్షలకే విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. NTR హౌసింగ్ సంప్ర: 92464 82022, 94401 20033, 73372 43565.

శ్రీనివాసానగర్, బ్యాంక్ కాలనీ, పరిటాల ఓంకార్ ఫంక్షన్‌హాల్ దగ్గర గృహప్రవేశానికి సిద్ధంగా గల 3 B/R ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 90002 57777, 70326 23777.

2 BHK Under Construction Flats and Commercial Space in Currencynagar are for Sale ✆ 91004 42647, 43.

ప్రసాదంపాడు St.Anns స్కూల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 2 BHK 805 S.Ft. బైక్ పార్కింగ్‌తో గృహప్రవేశానికి సిద్ధం. కేవలం 28 లక్షలకే. ✆ 97054 14445.

4 BHK Flats for Sale. పూర్తి నాణ్యతా ప్రమాణాలతో బ్రాండెడ్ మెటీరియల్స్ వాడి అనుభవజ్ఞులైన సివిల్ ఇంజినీర్ల స్వంత నిర్మాణ సంస్థ అయిన "శ్రీ విఘ్నేశ్వర సివిల్ ప్రాజెక్ట్స్" వారి 8వ ప్రాజెక్టు "శ్రీనివాస గ్రాండ్ సిటీ" జైన్ కాలనీ ప్రక్కన, బైపాస్ "Y" జంక్షన్ దగ్గర, గొల్లపూడి, విజయవాడ నందు AP CRDA వారి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొంది గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్న 4 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. Gated Community - 1 Acre. 4 Blocks - Each Black 5 Flats 170 Sq.Yards site/1 Flat - Sri Krishna Mandir Club House with 4 Guest Rooms Sewage Treatment Plant - Softner for Water Bio Metric Security Fully Furnished Power Backup 75% Open area 4 Sides Ventilation - Terrace Garden - Kids Zone - Shuttle Court -2 Min. to NH9. www.svcprojects.in

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

120 చ.గ.లలో G+2 RCC 2 B/R బిల్డింగ్, SIHS Colony, 5th Cross, Q. No. 82, Vidyadharapuram, VJA-12. Cont: 98481 06118.

LAND FOR SALE

విజయవాడ ఈడుపుగల్లు డొంకరోడ్డులో గోల్డెన్ హౌసెస్ ఎదురు ఎకరం పొలం అమ్మకానికి కలదు. సతీష్: 99899 50787, 95535 59133.

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో తక్కువ రేట్లలో భూములకై సంప్రదించండి. మరియు 5 AC నుండి 100 AC ఎకరాల వరకు ఫామ్ ల్యాండ్స్ డెవలప్ చేసి ఇవ్వబడును. సురబి డెవలపర్స్. సం॥. S.చౌదరి. ✆ 85008 37009

PLOT FOR SALE

కృష్ణాజిల్లా, అమరావతికి దగ్గర, కంచికచర్ల సమీపములో చ.గ. 2000/- రూ. నుండి పూర్తి డవలప్‌మెంట్స్ ప్లాట్లు అమ్మకం. స్పాట్ Reg. ✆ 81431 13399.

ఉయ్యూరు దగ్గర CRDA ప్లాట్స్ చ.గ. 5,900/-, 80% బ్యాంక్‌లోన్. బందరురోడ్డుకి అతిచేరువలో, సిటీ బస్ రూట్, తక్షణం ఇళ్ళు కట్టుకొనుటకు ప్లాట్స్. 9 గ్రా. గోల్డ్, రి.జి. ఫ్రీ. ✆ 92907 29258.

Dokiparru Limited Plots in Develp. Venture. Beside Venkateswara Swami Temple, Nr. Machilipatnam. Rs.3500-4000 sqyd.✆ 9182408962.

ఫెర్రికి 13కి॥, జి.కొండూరు కన్వర్షన్ కట్టిన 40 అ॥ రోడ్ల వెంచర్‌లో 154 చ॥గ॥ - 300 చ॥గ॥ వరకు గుడ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్ అమ్మకం. గ॥ 3600/- ✆ 88856 12341.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

సింగ్‌నగర్ గ్యాస్ గోడౌన్ దగ్గరలో S/E కార్నర్ 619 చ.గ. ఖాళీస్థలం విడివిడిగా/మొత్తంగా అమ్మకానికి కలదు. ✆ 97054 67867, 98666 75492.

195.4 చ.గ. (26'x67'-6") తూర్పు ఫేసింగ్ గల స్థలము స్క్రూబ్రిడ్జి మరియు కనకదుర్గమ్మ వారధి మధ్య హైవేకు దగ్గరలో నెలకుదుటి వెంకటేశ్వరరావు వీధి, SBI ప్రక్కన, బాలాజీనగర్ నందు అమ్మకమునకు కలదు. ✆ 99490 95333.

LEASE / RENT

10,000 Sq.Ft. (ప్రత్యేక లిఫ్ట్ కలదు) విజయవాడ ఆటోనగర్, ఫేస్-3 నందు హాస్టల్స్, బ్యాక్ ఆఫీసులకు, కాల్‌సెంటర్లకు, బి.పి.ఓ. ఆఫీసులకు, కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు మొ॥వాటికి అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 92480 91122.

TO-LET

COMMERCIAL

మహానాడు 100 Ft రోడ్డు Opp SBI ఫ్లోర్‌కి 1400 S.Ft 2 ఫ్లోర్స్ కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 91646 69395.

BRTS రోడ్డు తూర్పు/ఉత్తరం ఫేసింగ్ సుమారు 1000 చ.అ.లు గోడౌన్స్, హాస్పటల్స్, ఆఫీసులు, కన్సల్టెన్సీలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 94403 47666.

VJA జోజినగర్ RTC వర్క్‌షాపు ఎదురురోడ్‌లో G+2 బిల్డింగ్స్-2 (9000 చ॥అ॥) విడివిడిగా / మొత్తంగా గోడౌన్/ ఆఫీస్‌లకు అద్దెకు ✆ 94404 93915.

JOBS

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా Male/Female మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 94907 89174, 91332 95777.

ప్రముఖ MNC సంస్థకు మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Freshers also. email: poornimanikita@gmail.com ✆ 91217 04976.

హెల్పర్స్ (20-30 Y.) లేడీ క్లర్క్ కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి. సంప్ర॥ వి.యమ్.కె. ట్రేడర్స్, కోస్టు స్కూల్ దగ్గర, కె.యల్.రావు నగర్, విజయవాడ-1. ✆ 94906 89058.

సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం+కమీషన్ మరియు ఏజెంట్లు కావలెను. ✆ :89995 55666, 90006 16677.

Wanted Jr. Lecturers in Phy; Chem; Bot; Zoo. & Wardens (M & F), Floor Incharges. Sanjeevi Medical Academy. ✆ 83090 10226, 98494 11354.

Wanted Marketing Executive for Mobile Accessories. Min. 0-2 yrs exp. Two Wheeler must. ✆ 96406 94444, 96406 92222.

Wanted Marketing Executives (Target Based), Tally, Accountent with 2Y Exp. Q: Degree. Vegaas Garments Pvt. Ltd, Nunna. ✆ 0866-2854755.

Home Based Offline Form Filling Data Entry Projects (Monthly Payments) Q: Any Degree, (Female) ✆ 81064 28630, 95538 91525.

Wanted Marketing Executives and Technicians to Work in Sunshine Solar System Pvt. Ltd, Vijayawada. ✆ 88866 38899, 98850 45455.

Wanted Lady Receptionist to work 10 AM - 7 PM. Inter, Age: below 35yrs. Vignan Academy, Siddahrtha Women's College Rd., Labbipet. ✆ 88978 86026.

Wanted Field/Marketing Executives for Bank Loans, Q:10th, Inter, Degree. Contact with your Resume. Cell: 96429 55788.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థకు సెక్యూరిటీలో అనుభవము కల్గిన ఫీల్డు ఆఫీసర్ కావలెను. ✆ 94944 59109, 94412 00297.

Wanted Lady Teachers 6th-10th, Social & English ★ ఆయాలు కావలెను. Ideal English Medium School, Ramanatham Street, Kasturibaipet, VJA-10 ✆ 0866-6615151.

విజయవాడలో ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు గార్డ్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్, Ex. సర్వీస్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 83743 79642, 88868 26666.

బ్యాంకు అనుబంధ సంస్థలో పని॥ డేటా ఎంట్రీ ఆ॥ 10K, సాఫ్ట్‌వేర్ కం.లో H.R Fre./ Exp. 10 to 20K., ఫ్రంట్ ఆఫీస్ - 12K, S/W డెవలపర్స్ M.C.A, B.Tech (All) - 15K, అకౌంటెంట్స్ - 20K, హౌస్ కీపింగ్, సూ॥వై॥ ✆ 95058 38531.

ప్రముఖ ఆర్కిటెక్ ఆఫీసులో పనిచేయుటకు B.Tech Civil చదివి Auto CAD సివిల్ తెలిసిన, అనుభవం ఉన్నా/ లేని అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. ✆ 93973 41745.

హైస్కూల్‌రోడ్ R.R గార్డెన్స్ విఘ్నేశ్వర హైట్స్‌లోని Male గార్మెంట్ షోరూం నందు పనిచేయుటకు (M) స్టాఫ్ కావలెను. జీతం: 8000/- ✆ 88015 30530.

ప్రముఖ సంస్థనందు జాబ్‌చేయుటకు యువతి, యువకులు కావలెను. అర్హత: 10th, ఇంటర్, ITI, డిగ్రీ. ఆకర్షణీయమైన జీతం, ఉచిత వసతి కలదు. ✆ 77024 84741.

ఉచిత శిక్షణ & ఉపాధి కేంద్రం: MEPMA ఆధ్వర్యంలో Tally, MS Office, Typing, PD కోర్సులలో ఉచిత శిక్షణ. బెంజిసర్కిల్, విజయవాడ. ✆ 0866 - 6666334, 73311 23828.

GVR అసోసియేట్స్ వారికి ఇంటర్/ డిగ్రీ చదివిన యువతులు కంప్యూటర్ ఆపరేటర్స్, టెలీకాలర్స్ & క్లర్కులుగా పనిచేయుటకు కావలెను. సంప్రదించండి: ✆ 70931 58518.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థకు: ★ ABM's (ఏదేని డిగ్రీ) ★ అకౌంటెంట్ (B.Com; Tally) మరియు DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 72077 71855, 81213 20891.

సత్యనారాయణపురంలో ప్రముఖ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం ఉన్నా/ లేకున్నా 20 సం॥లోపు అభ్యర్థులు కావలెను. దగ్గరివారికి ప్రాధాన్యత. ✆ 98495 45218.

Leads Projectలో పనిచేయుటకు Project Manager కావలెను. Qly: MA Social Work. leadsidus@gmail.com ✆ 98487 64222.

Hyd 5 Star Hotelsలో ఫిలింస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30, రూం+మీల్స్ ఫ్రీ. జీ॥ 12,000-14,500 ✆ 9705747453

మచిలీపట్నం బైపాస్‌రోడ్‌లోని కృష్ణవేణి I.T.I కాలేజీలో పనిచేయుటకు ఎలక్ట్రికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్ బిటెక్/ డిప్లొమో చదివిన & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. భార్యాభర్తలకు ప్రాధాన్యత, వివాహము అయిన కారుడ్రైవరు కావలెను. కాలేజీలో ఉచిత వసతి కలదు. ✆ 92924 05409.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థనందు విజయవాడ, వీరవల్లి, కొండపల్లి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, గార్డులు కావలెను. 12 & 8 Hrs డ్యూటీ, ESI+PF ✆ 70936 04577, 96521 31199.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రోడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి. వారికి కృష్ణా జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేయుటకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కావలెను. అర్హత: అవసరంలేదు. వయస్సు: 30 సం॥లపైన, జీతం: 5 వేల నుండి 40 వేల వరకు + కమీషన్ + ఇన్సెంటివ్స్ + ఫారిన్ ట్రిప్స్ + గిఫ్ట్స్. పోస్టల్, LIC ఏజంట్లు, వ్యాపారస్థులు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగస్థులకు ప్రాధాన్యత. Walk in Today. ✆ 98498 24080, 98498 06334.

ప్రముఖ MNC నందు PartTime/ Fulltime అవకాశం కలదు. Age: 25+ Contact: 95024 56502, 99086 68912.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రోడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి., కైకలూరు బ్రాంచినందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన, వయస్సు: 35 సం॥లలోపు, జీతం: 10,000 + ఇన్సెంటివ్స్. శ్యామలాంబ గుడివీధి, గాంధీబొమ్మల సెంటర్, కైకలూరు. ✆ 98498 24080, 92925 09421.

ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలో ★ సేల్స్‌మేనేజర్ (F) కావలెను. అర్హత: డిగ్రీ. వ: 25 సం॥ ఆపైన, జీతం: 20-25 వేల వరకు. ఫిక్స్‌డ్. పార్ట్‌టైమ్ కూడా కలదు. ✆ 88861 46748, 90321 03338.

ప్రముఖ బ్యాంకులకు సంబంధించిన కలెక్షన్ చేయుటకు ★ టీమ్ లీడర్స్ ★ సిస్టమ్ నాలెడ్జ కలిగిన బ్యాక్ ఆఫీస్ ఎడ్మిన్ కావలెను. అనుభవంగల వారికి ప్రాధాన్యత. ✆ 90307 44999, 90321 34222.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, తిరువూరు, విజయవాడలలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా కావలెను. మైక్రో ఫైనాన్స్ రంగంలో అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఉ॥ 10 గం॥ 1 గం॥ లోపు సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్, # 27-18-15, పాత IOB ఎదురుగా నవరంగ్ థియేటర్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ. ✆ 96666 99716.

DRIVERS

విజయవాడలోని Air Port నందు పనిచేయుటకు టాక్సీ బాడ్జ్ & ట్రాన్స్‌పోర్టు లైసెన్స్‌తో అనుభవం గల డ్రైవర్లు కావలెను. వసతి కలదు. ✆ 0866 - 2554501.

TOURS & TRAVELS

CAR RENTALS

మీ ప్రయాణం ఏదైనా మీ సుఖమయ ప్రయాణానికి టొయోటా ఇన్నోవా (7 నంబర్స్) కొరకు 24 గంటలు కాల్ చేయండి. ✆ 8019328159.

24న యువజనోత్సవాలు

సత్యనారాయణపురం,(విజయవాడ): కృష్ణా జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల24వ తేదీన ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రాంగణంలో విజయవాడ డివిజన్ స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజనోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో 15సంవత్సరాల వయసు నుంచి 29 సంవత్సరాల వయసులోపు వారు పాల్గొనవచ్చని తెలిపారు. కర్నాటక గాత్రం, హిందుస్థానీగాత్రం కూచిపూడి, భరతనాట్యం, కథక్, మణిపురి, ఒడిస్సీ, వీణ, సితార్. తబల, మృదంగం, గిటార్, హార్మోనియం, జానపదగీతాలు(బృంద), జానపద నృత్యాలు (బృందం) తదితర అంశాలలో పోటీలుంటాలయన్నారు. ఆసక్తిగలవారు తమ పుట్టినతేదీ ధ్రువకీరణ పత్రం, ఆధార్, జిరాక్స్ ప్రతులు, 2 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఈనెల24వతేదీ ఉదయం 9గంటలకు ఘంటసాల సంగీత కళాశాలలో హాజరుకావాలని కోరారు.

కురులతోనే అందం..!

ఆకట్టుకున్న ర్యాంపు షో



ర్యాంప్‌వాక్ చేస్తున్న జావేద్, మహిళలు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: హెయిర్‌స్టైల్ డిజైన్‌లో ఉపాధి అవకాశాలున్నాయని ప్రముఖ హెయిర్‌స్టైల్ డిజైనర్ జావేద్ హబీబ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలో దక్షిణ భారతదేశ హెయిర్‌స్టైల్స్‌పై యువతకు అవగాహన కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శిరోజాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. హెయిర్‌స్టైల్ విభాగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. దక్షిణాదివాసులకు తలకు కొబ్బరినూనె కంటే ఆవనూనె ఉత్తమమని జావేద్ హబీబ్ వివరించారు. ఈ సందర్భంగా యువతీ, యువకులకు హెయిర్‌స్టైల్ డిజైన్ల గురించి వివరించారు. అనంతరం వారితో కలసి ర్యాంపు వాక్ నిర్వహించి అందర్ని అలరించారు.

కోఆప్‌టెక్స్‌లో తగ్గింపు ధరల సంబరాలు ప్రారంభం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా అధునాతన శైలిలో చేనేత వస్త్రాలు రూపొందించటం అభినందనీయమని మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. మంగళవారం కారల్‌మార్క్స్‌రోడ్డులోని కోఆప్‌టెక్స్ షోరూంలో వినాయకచవితి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తగ్గింపు ధరల సంబరాలను ఆమె ప్రారంభించారు. చేనేత కళాకారుల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమాచార సహాయ సంచాలకులు సూర్యచంద్రరావు తమిళనాడు ప్రభుత్వ చేనేత సహకార సంస్థ విభిన్నమైన రీతుల్లో అద్భుతమైన డిజైన్లతో చేనేత వస్త్రాలను రూపొందించినట్లు తెలిపారు. కోఆప్‌టెక్స్ రీజనల్ మేనేజర్ కె.చంద్రశేఖరన్ మాట్లాడుతూ అన్ని రకాల వస్త్రాలు 30 శాతం రాయితీతో అందిస్తున్నామన్నారు. కోఆప్‌టెక్స్ రీజనల్ మేనేజర్ అరుల్‌రాజన్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ వి.గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్, బోటనీ సబ్జెక్టులకు సంబంధించి గౌరవ అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి.రవికుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ చేసి 50 శాతానికి పైగా మార్కులను పొందిన వారు అర్హులుగా పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన అధ్యాపకులకు ప్రాధాన్యమివ్వనున్నట్లు చెప్పారు. ఆసక్తిగలవారు ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5గంటలలోగా కళాశాల కార్యాలయంలో నేరుగా గానీ పోస్ట్ ద్వారా గానీ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. 29వతేదీ ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలను నిర్వహించి ఎంపిక చేపట్టనున్నట్లు వివరించారు.

దుర్గగుడి అభివృద్ధిపై కమిటీ!

దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన పాలకమండలి

ఈవో సమక్షంలో వివిధ అంశాలపై చర్చ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలకు విరుద్ధంగా జరుగుతున్న పనులు, సౌకర్యాల లేమి, అంతరాలయ టికెట్ ధర తగ్గింపు తదితర అంశాల గురించి మంగళవారం సచివాలయంలోని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి మన్మోహన్ సమక్షంలో ఈవో సూర్యకుమారి, పాలకమండలి ఛైర్మన్ గౌరంగబాబు, సభ్యులు వాడివేడిగా చర్చించారు. ఇటీవల ఛైర్మన్ గౌరంగబాబు, సభ్యులు అంతరాలయ దర్శనం టికెట్ ధరను రూ.300 నుంచి రూ.150లకు తగ్గించాలని జిల్లా మంత్రి దేవినేని సమక్షంలో ఈవో సూర్యకుమారిని కోరారు. మంత్రి కూడా సానుకూలంగా స్పందించిన విషయాన్ని పాలకమండలి సభ్యులు మన్మోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. వాస్తుకు విరుద్ధంగా ఈశాన్యంలో ప్రసాదాల పోటు, నైరుతిలో కృత్రిమ జలపాతం ఏర్పాటు, దక్షిణం వైపు కాలిబాట, ఉత్తరం వైపున దేవస్థానం గేటు మూసివేత వంటి అంశాలపై దేవస్థానం ఆస్థాన జ్యోతిష్యులు పూజ్యం విశ్వనాథం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లిఖిత పూర్వకంగా తెలియజేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. దేవస్థానం అధికారులు పాలకమండలి సభ్యులకు కనీస సమాచారం ఇవ్వడం లేదని, ప్రతిపాదనలు అధికారులు ఏకపక్షంగా చేయకుండా పాలక మండలితో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటే భక్తుల మనోభావాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. రూ.150 కోట్లు విలువ చేసే సీవీ రెడ్డి ఛారిటీస్ స్థలం నుంచి ఎటువంటి ఆదాయం దేవస్థానానికి లభించని విధంగా రూ.8 కోట్లు వెచ్చించి షెడ్లు వేస్తున్న విషయాన్ని కూడా చర్చించారు. గొల్లపూడిలో గోశాల నిర్మిస్తే భక్తులకు ప్రయోజనం ఉండదని, అక్కడ కాటేజీలు, డార్మెటరీలు నిర్మిస్తే భవిష్యత్తులో దేవస్థానానికి ఆదాయం, భక్తులకు సౌకర్యం సిద్ధిస్తాయని వివరించారు. రూ.కోట్లు విరాళాలు నిత్యాన్నదాన పథకానికి దాతలు ఇస్తుంటే అన్నప్రసా



దంలో సాంబరు తొలగించడం, ఒక కూరకే పరిమితం చేయడం తగదని వివరించారు. ఈవోగా సూర్యకుమారి బాధ్యతలు స్వీకరించిన తరువాత అమ్మవారికి సారె సమర్పించడం, దసరా ఉత్సవాల్లో తిరుమల తరహాలో భక్తులతో ఊరేగింపు, పల్లకీ సేవ వంటి కార్యక్రమాలకు భక్తుల నుంచి మంచి ఆదరణ లభించిందని, అదేవిధంగా అంతరాలయ దర్శనం టికెట్ విషయంలో కూడా సానుకూలంగా స్పందిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలియజేశారు. విషయాలన్నింటినీ సావధానంగా విన్న ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ అన్ని విభాగాల నుంచి ఒక్కో సభ్యుడిని ఎంపిక చేసి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ సభ్యుల ఆమోదం మేరకు పనులు చేపట్టాలని సూచించారు. ఆయన సూచనకు అధికారులు, పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు సమాచారం.

ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి

పటమట, న్యూస్‌టుడే: యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ రేచల్ చటర్జీ అన్నారు. మారిస్ స్టెల్లా కళాశాలలోని రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ-ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కువగా హెచ్ఐవీ/ఎయిడ్స్ కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. 2015-16 గణాంకాలను బట్టి గుంటూరు జిల్లాలో అత్యధికంగా 3,781 హెచ్‌ఐవీ కేసులు, తూర్పు గోదావరి జిల్లాలో 3,538, కృష్ణా జిల్లాలో 2,693 కేసులు నమోదయ్యాయని చెప్పారు. యువత ఈ వ్యాధి కారకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వచ్ఛందంగా రక్తదానాలు చేయాలని, రెడ్‌క్రాస్ వారి సహకారంతో రోగులకు సేవలు అందించడంలో ముందుండాలని పేర్కొన్నారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ హెచ్‌ఐవీ వ్యాధి యువతలో ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు హెచ్‌ఐవీ సోకడం వల్ల సంభవించే పరిణామాలు, వ్యాధి తీవ్రత, నివారణ చర్యలు తదితర అంశాలపై విద్యార్థినులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థినులకు డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఉచిత దంతపరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎకడమిక్ గైడెన్స్ ఆఫీసర్, సీసీఈ డాక్టర్ ఇళ్ల రవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ రేఖ, రెడ్‌రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ నిత్యజీవప్రద, ఆర్ఆర్‌సీ సభ్యులు సుప్రియ, గ్లోరి, రత్నకుమారి పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రేచల్ చటర్జీ

'ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్ వైకాపా పక్షపాతి'

పట్టాభిపురం: ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్ తీరు సరిగా లేదని, ఆయన వైకాపా పక్షపాతిగా వ్యవహరిస్తున్నట్లుగా ఉందని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి నక్కా ఆనందబాబు మండిపడ్డారు. గుంటూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న భన్వర్‌లాల్ ఏకపక్షంగా ఉండటం సరికాదన్నారు. సీఎం చంద్రబాబు పట్ల వైకాపా అధ్యక్షుడు జగన్ చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని తాము పదే పదే ఫిర్యాదులు చేసినప్పటికీ పెడచెవిన పెట్టారని విమర్శించారు. జగన్ 15 రోజులు పాటు నంద్యాలలో మకాం వేసి అన్ని కులాలను, వర్గాలను రెచ్చగొట్టి లబ్ధి పొందేందుకు శతవిధాలా ప్రయత్నించారని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజలు సంయమనం పాటించారన్నారు. తండ్రి హయాంలో దోచుకున్న ప్రజల సొమ్మును నంద్యాల ఉప ఎన్నికల్లో జగన్ విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఎన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా ప్రజలు ఆయన ఉచ్చులో పడలేదని, ముమ్మాటికీ తెదేపా ఘన విజయం సాధిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

జాతీయ గులాబీ ప్రదర్శనకు విస్తృత ఏర్పాట్లు

విజయవాడ నగరపాలక సంస్థ: విజయవాడనగరపాలక సంస్థ, రోజ్‌సొసైటీ ఆఫ్ ఏపీ, రాష్ట్ర అర్బన్‌గ్రీనరీ బ్యూటిఫికేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 23 నుంచి 25వ తేదీ వరకు నగరంలో జరగనున్న 36వ ఆల్ ఇండియా రోజ్ కన్వెషన్, గులాబీ ప్రదర్శనకు విస్తృత ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో కలిసి ఆయన అభ్యుదయ కాలనీతోపాటు, పలు పార్కు ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రదర్శన జరుగుతున్నందున విదేశాల నుంచి కూడా ఎక్కువ మంది ప్రతినిధులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగని విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ముందుగా ప్రదర్శనకు ఎంపిక చేసిన ప్రాంతానికి బదులుగా భవానీపురం పున్నమిఘాట్, భవానీ ఘాట్ ప్రాంతాల్లో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపార. అక్కడ 250 స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరోవైపు విదేశీ ప్రతినిధులను ఆకర్షించేలా బెంజిసర్కిల్, స్క్యూబ్రిడ్జి,ఎంజిరోడ్డు డివైడర్, ఎయిర్‌పోర్టు నుంచి జాతీయ రహదారి వెంట సుందరీకరణకు చర్యలు చేపట్టాలన్నారు. రాజీవ్‌గాంధీ పార్కులోని మ్యూజికల్ ఫౌంటేన్ చుట్టూ వివిధ రకాల గులాబీ మొక్కల కుండీలను పెద్దఎత్తున అమర్చాలని ఆదేశించారు.


ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న కమిషనర్

నగరంలో ఈనాడు

విజయవాడలో ..

మధ్యాహ్నం 3 గంటలకు లబ్బీపేటలోని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సిద్ధార్థ మహిళా కళాశాల, మాస్టర్‌మైండ్స్ పవర్ విజయవాడ వారి ఆధ్వర్యంలో 'ఆడపిల్ల' సామాజిక కార్యక్రమం.

సాయంత్రం 6 గంటలకు గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదికపై ప్రమోద ఆర్ట్స్, తెలుగు కళావాహిని, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ, దిట్టకవి కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో గానసుధ సినీ సంగీత విభావరి.

సాయంత్రం 6 గంటలకు గవర్నర్‌పేటలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో లయన్స్ క్లబ్బుల ప్రమాణస్వీకారం.

సాయంత్రం 6.30 గంటలకు దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి

– న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

గుంటూరులో..

ఉదయం 9.30 గంటలకు జేకేసీ కళాశాల రోడ్డులోని ఆర్‌వీఆర్ విద్యా కళాశాలలో పాఠశాలల విద్యార్థులకు పోటీలు.

అంకిరెడ్డిపాలెం, వెంగళాయపాలెం, చల్లావారిపాలెం, లాలుపురం గ్రామాల్లో రెవెన్యూ సభలు. **- గుంటూరువారితోట, న్యూస్‌టుడే**

దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్‌యార్డులో పసుపు ధరలు



కొమ్ములు 5500 6812

కాయ 2300 7000

(213 క్వింటాళ్ల బియ్యం పంపిణీ)

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

అమరావతి సమాచారం



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు చేస్తారు. ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్లకు శాంతి కళ్యాణం నిర్వహిస్తారు.

దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 102 బంగారు పుష్పాలతో రుత్వికులు స్వర్ణ పుష్ప పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,516 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.



రూ.300 దర్శనం టిక్కెట్లు : ఆగస్టు 29 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేయనున్నారు.

కాటేజీలు: అక్టోబరు 11 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు కేటాయించనున్నారు.

అర్జిత సేవలు : అక్టోబరు 21, 22వ తేదీకి బుధవారం జారీచేయనున్నారు.

ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

గమనిక : దర్శనం, సేవ టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్ కార్డులలో ఏదో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

రూ.300 టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

సేవా టిక్కెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు విధిగా కేంద్రానికి రావాల్సి ఉంటుంది. వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు ఆమోదించరు.

కేంద్రం తెరిచి ఉండే వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు.

-న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

స్వరాజ్యమైదాన్ రైతుబజారులో (నిన్నటి ధరలు)

విజయవాడ సబ్‌కలెక్టరేట్: వంకాయలు రూ.18/24, టమాట రూ.37, బెండ రూ.15, పచ్చిమిర్చి రూ.13, కాకర రూ.12, బీర రూ.14, క్యాబేజి రూ.18, క్యారెట్ రూ.48, దొండ రూ.18, బంగాళదుంప రూ.13, ఉల్లిపాయలు రూ.22, గోరుచిక్కుళ్లు రూ.20, దోస రూ.10, సొర రూ.8/7, పొట్ల రూ.10/12, అరటికాయ రూ.8/7, చామదుంప రూ.25, ములక్కాయ రూ.5/4, ఆకు కూరలు కట్ట రూ.2, కంద రూ.25, బీట్‌రూట్ రూ.22, కీరదోస రూ.20, బీన్స్ రూ.56, క్యాప్సికమ్ రూ.47, నిమ్మ (డజను) రూ.14/16, కొత్తిమీర కట్ట రూ.5/10, పుదీనా రూ.3/7, ముల్లంగి రూ.8, పచ్చిమామిడి రూ.6/8, అల్లం రూ.66.

గమనిక: పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.



ఆనందో బ్రహ్మ.. వెంకటేశ్వర ప్యాలస్, రాజకుమారి, స్వాతి, రాఘవేంద్ర, రాంగోపాల్, బాలాజీ సినీవిల్లా (పోరంకి), విజయలక్ష్మి (కంకిపాడు), **నిన్నుకోరి..** శకుంతల, **నక్షత్రం..** జయరాం, **Annabelle..** అలంకార్, నవరంగ్, **ఖైదీ నెంబర్ 150..** కళ్యాణచక్రవర్తి, **ప్రతిక్షణం..** స్వర్ణ ప్యాలెస్, వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), **దర్శకుడు..** వెంకటస్వర్ణ ప్యాలెస్, **నేనే రాజు నేనే మంత్రి..** అన్నపూర్ణ, శ్రీనివాసమహల్, దుర్గామహల్, వెంకటకృష్ణ (పోరంకి), శ్రీరామచంద్ర (కంకిపాడు), వెంకటేశ్వర డీలక్స్ (ఇబ్రహీంపట్నం), **జయ జానకి నాయక..** అప్సర, సౌమ్య, నీలిమ, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), వినాయక్, విజయలక్ష్మి (కానూరు), శ్రీనివాస (పోరంకి), శ్రీచంద్ర (కంకిపాడు), బాలాజీ (ఇబ్రహీంపట్నం), శివకృష్ణ (కొండపల్లి) **లై...** శైలజ, రామకృష్ణ, **ఫిదా..** కపర్ధి,

రవీంద్రసినిమాస్ (పాయకాపురం): ఆనందో బ్రహ్మ.. జయ జానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి,

ఐనాక్స్ - రాజ్, యువరాజ్: ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక

మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): Annabelle, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి,

సినీ పోలీస్ (PVP) (యం.జి. రోడ్): Annabelle (2D తెలుగు, ఇంగ్లీషు), ఆనందో బ్రహ్మ, బరేలీకి బర్ఫీ (హిందీ), జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా,

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): Annabelle (2D తెలుగు, ఇంగ్లీషు), ఆనందో బ్రహ్మ, Dunkirk (2D ఇంగ్లీషు), జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా, Viceroys House (2D Eng.)

Y. Screens: (బస్టాండ్): ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి, లై,

'లెక్క'లేని తనం

విజయవాడలోని తూర్పు నియోజకవర్గం పటమట 9వ డివిజల్లో 480 మీటర్ల పొడవునా సిమెంట్ రహదారి నిర్మాణం చేపట్టేందుకు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు రూ. 39 లక్షలు వ్యయం అవుతుందని అంచనాలు తయారుచేసి ఇటీవల పనులు చేపట్టారు.

పశ్చిమ నియోజకవర్గంలోని 28వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో 296 మీటర్ల రహదారి నిర్మాణానికి ఏకంగా రూ.52 లక్షల వ్యయం అవుతుందని అదే ఇంజినీరింగ్ అధికారులు అంచనాలు తయారు చేశారు. ఒకే నగరంలో రెండు చోట్ల వ్యయంతో ఇంత తేడా ఎలా ఉంటుందో వారికే తెలియాలి.

పాతబస్తీ పంజాసెంటర్ ప్రాంతంలో రూ. 10 కోట్ల వ్యయంతో చేపడుతున్న షాదీ ఖానా నిర్మాణానికి పునాదుల మట్టి తొలగించేందుకు రూ.లక్ష అవుతుందని అంచనాలు వేసిన అధికారులు ఆపై ఆమొత్తాన్ని రూ.50 లక్షలకు దాటించేశారు. షాదీఖానా నిర్మాణ వ్యయంలోనూ అంచనాలను పలు మార్లు మార్చేశారు.

అంతుచిక్కని అంచనాలు
అభివృద్ధి పనుల్లో అధికారుల మాయాజాలం
అవినీతితో నిర్మాణాల్లో నాణ్యత శూన్యం

విజయవాడనగరపాలక సంస్థ,న్యూస్‌టుడే

విజయవాడ నగరంలోని ఒక డివిజన్‌కు మరో డివిజన్‌కు.. ఒక ప్రాంతానికి మరో ప్రాంతానికి.. వివిధ అభివృద్ధి పనుల అంచనాల్లో నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు అనుసరిస్తున్న తీరుపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా సిమెంట్ రహదార్ల నిర్మాణాల్లో వారు ఇష్టానుసారంగా అంచనాలు వేస్తూ వ్యయంలో పెద్దఎత్తున వ్యత్యాసం చూపుతూ గుత్తేదార్ల నుంచి భారీగా కమీషన్లు దండుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ముందుగా తయారు చేసిన అంచనాలకు అనువుగా పనులు చేసేందుకు టెండర్లు పిలిచినా, గుత్తేదార్లు ముందుకు రావడం లేదంటూ సాకు చూసి ఆపై ఇష్టానుసారంగా అంచనాలను మార్చేస్తూ కాసులకు కక్కుర్తిపడుతున్నారు.

నగరంలోని పటమట ప్రాంతంలో 480 మీటర్ల పొడవునా నిర్మించిన ఓ సిమెంట్ రహదారి నిర్మాణానికి రూ.39 లక్షలు వ్యయం అవుతుందని నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు ఇటీవల అంచనాలు వేశారు. ఆపై నిర్మాణం కూడా చేపట్టారు. తాజాగా భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీలో కేవలం 296 కిలోమీటర్ల పొడవునా సిమెంట్ రహదారి నిర్మాణానికి రూ.52 లక్షలు వ్యయం అవుతుందని అంచనాలు తయారుచేసి టెండర్లు పిలిచి పనుల ప్రారంభానికి సిద్ధమయ్యారు. ఆ రహదారి శంకుస్థాపనకు వెళ్లిన మేయర్ కోనేరు శ్రీధర్ అనుమానమొచ్చి అంచనాల వ్యత్యాసాలను తెలుసుకుని ఆశ్చర్యపోయారు. కేవలం ఒక్కో కిలోమీటరుకు రూ.9442 చొప్పున అధికంగా అంచనాలు వేసినట్లు ఆయన గుర్తించి వెంటనే ఆ నిలుపుదల చేయాలని ఆదేశించి వెనుదిరిగారు. ఆయా సంఘటనలో అధికారుల అవినీతి, అక్రమాల వ్యవహారం బట్టబయలు కావడంతో చేసేదిలేక ఆయా రహదారి అంచనాలు తిరిగి సరిచేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

అన్ని పనుల్లోనూ అంతే!

వాస్తవానికి నగరంలో..ఏటా రూ.కోట్ల వ్యయంతో అనేక రకాల పనులు చేపడుతుండగా ఇటువంటి అడ్డగోలు అంచనాలతో అధికారులు ఎంత అవినీతికి పాల్పడుతున్నారోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

గత ఏడాది జరిగిన కృష్ణాపుష్కరాల సందర్భంగా ప్రభుత్వం రూ.186 కోట్లు మంజూరు చేయగా, అందులో రూ.97 కోట్ల వ్యయంతో నగరంలోని పలు ప్రాంతాల్లో 56 బీటీ రహదాహదార్లను అధికారులు కొత్తగా నిర్మించడం, విస్తరించడం, పునరుద్ధరించడం వంటివి చేశారు. రూ.లక్షలాది వ్యయంతో నిర్మించిన ఆయా రహదార్లు ప్రస్తుతం చాలావరకు పాడైపోగా, అనేక చోట్ల గుంతలు పడ్డాయి. కొన్ని రహదార్లను అధికారులే యూజీడీల కోసం తవ్వేశారు.



నిర్మించిన ఏడాదికే ధ్వంసమైన రహదారి

వాటి నిర్వహణ మరో ఏడాది వరకు గుత్తేదార్లదే అంటూ అధికారులు తప్పించుకుంటున్నా, మెజారిటీ రహదార్లు ఏడాదిలోపే పాడైపోయాయి. ఇలా నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తూ అంచనాలను మాత్రం అడ్డగోలుగా తయారు చేస్తూ అధికారులు అవినీతిని పాల్పడుతున్నారు.

బుడమేరు ముంపు నివారణ కింద ప్రభుత్వం రూ.47.52 కోట్లు మంజూరు చేయగా, రూ.10.52 కోట్ల అంచనాల వ్యయంతో రైల్వేట్రాక్ నుంచి రేల్వే అధికారుల ద్వారా నగరంలోని మురుగునీటిని మళ్లించేందుకు ఇటీవల నిర్మించిన బాక్సు కల్వర్టు పనులు ప్రస్తుతం ఎందుకూ పనికిరాకుండా పోయాయి. ఎక్కడి నీరు అక్కడే, ఎక్కడి చెత్త అక్కడే నిలిచిపోతుండగా, రూ.కోట్లు మాత్రం నిరుపయోగం అయ్యాయి.

నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆధునికీకరణకు అధికారులు ముందుగా రూ.4 కోట్లు వ్యయం అవుతుందని అంచనాలు తయారు చేయగా, ఆపై రూ.8 కోట్లకు పెంచేశారు. చివరకు రూ.7 కోట్లు ఖర్చుచేసి పనులు పూర్తిచేసినట్లు లెక్కలు చూపారు. ఇన్ని కోట్లు ఖర్చు పెట్టినా కళాక్షేత్రం మాత్రం అప్పుడే వాల్‌కేర్ ఊడిపోతూ, రంగులు వెలిసిపోతూ కనిపిస్తోంది. కొన్ని తలుపులకు బీటలు వచ్చాయి.

కేంద్ర ప్రభుత్వం నగరంలో వర్షపునీటి డ్రెయిన్ల నిర్మాణాలు చేపట్టేందుకు రూ.461.04 కోట్లు మంజూరు చేయగా, పబ్లిక్‌హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద నిర్మించిన అవుట్‌ఫాల్ డ్రెయిన్లను కొన్ని చోట్ల తొలగించి కొత్త పనులు చేపడుతున్నారు. వాటి అంచనాల్లోనూ పెద్దఎత్తున అక్రమాలు జరగ్గా, అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

నగరంలో ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక కింద రూ.37 కోట్లు మంజూరు కాగా, పలు డివిజన్లలో రహదార్లు, కల్వర్టులు ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు చేపట్టేందుకు అధికారులు వ్యయం చేశారు. వాటి అంచనాల్లో పెద్దఎత్తున అవినీతి జరిగినట్లు కార్పొరేటర్లే ఆరోపిస్తున్నారు.

సర్కిల్-1 పరిధిలో రూ.10 కోట్ల నిధులతో షాదీఖానా నిర్మాణం చేపడుతున్నారు. ఆ స్థలంలో రబ్బీస్ తొలగింపు మొదలు, పునాదులు, పిల్లర్ల వరకు అనేకసార్లు అంచనాలు మారిపోగా, నిర్మాణపు ప్లాన్లను సైతం పలుసార్లు మార్చేసి అధికారులు తమ అవగాహన లోపాన్ని బయటపెట్టుకున్నారు.

నగరంలో రూ.9.97 కోట్లతో ఎన్టీఆర్ వాణిజ్య సముదాయం, రూ.1.50 కోట్లతో గాంధీనగర్ రిజర్వాయరు వద్ద పలు దుకాణాలు నిర్మిస్తుండగా, వాటి అంచనాల్లో పలు లోపాలు ఉన్నాయి. ఎన్టీఆర్ సముదాయం నిర్మాణం సెల్లార్, మొదటి అంతస్తు నిర్మాణం గతంలోనే నిర్మించారు. ప్రస్తుతం మొదటి, రెండు అంతస్తులు మాత్రమే చేపడుతుండగా, అందుకు సైతం రూ.కోట్లలోనే అదనపు అంచనాలు తయారు చేస్తున్నారు.

జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద రూ.1422 కోట్ల వ్యయంతో 19 ప్యాకేజీల కింద అనేక రకాల నిర్మాణాలు చేపడితే వివిధ పనులు ఇప్పటికీ అక్కరకు రాలేదు. ఇదే పథకం కింద రూ.49.12 కోట్ల వ్యయంతో 34 కిలోమీటర్ల పొడవునా వర్షపునీటి డ్రెయిన్ల నిర్మాణం చేపట్టగా, వాటిని ప్రస్తుతం తొలగించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఫలితగా అన్ని రూ.కోట్ల ప్రజాధనాన్ని మట్టిపాలు చేయడం ద్వారా వారి అవినీతిని కప్పిపుచ్చుకునే యత్నం చేస్తున్నారు.

అంచనాలు తిరిగి మార్చమన్నా

సిమెంట్ రహదార్ల నిర్మాణంలో అధికారులు ఇష్టానుసారంగా అంచనాలు తయారుచేసిన మాట నిజమే. భవానీపురం హౌసింగ్ బోర్డుకాలనీ సీసీ రహదారి నిర్మాణానికి అత్యధికంగా అంచనాలు వేశారు. ఆ పనుల ప్రారంభానికి శాసనసభ్యునితోపాటు నన్నూ పిలిస్తే వెళ్లాను. భారీగా పెంచి వేసిన అంచనాలు బట్టబయలు కావడంతో మళ్లీ తయారు చేయమని అధికారులకు సూచించా. **- కోనేరు శ్రీధర్, మేయర్**

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెత్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.01:00, రా.8:30)
ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
జీవనరేఖ - విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా.4:00)
బాడీ మైండ్ & సోల్- అంతరంగం (ఉ.10:00)
విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
హెల్దీ డయాబెటిక్ (మ.1:30)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా.7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ముద్దుగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు - వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు - టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) - క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ - ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్) - జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ - సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **గోలిమార్,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

అభయాంజనేయస్వామి సన్నిధిలో లక్ష్మీపార్థసారథి


స్థానిక నేతలతో లక్ష్మీపార్థసారథి భాస్కర్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : అమరావతి అభివృద్ధి సంస్థ సీఎండీ లక్ష్మీపార్థసారథి భాస్కర్ మంగళవారం హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రముఖులు చలసాని ఆంజనేయులు, వేగిరెడ్డి పాపారావు, కొల్లి వెంకట్రావు, కట్టా వాసు తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. సీఆర్డీఏ ముఖద్వారం వద్ద ఉన్న అభయాంజనేయస్వామి ఆశీస్సులు నూతన రాజధాని అమరావతికి ఉంటాయని ఆమె ఆకాంక్షించారు. జంక్షన్‌లో రహదారి మధ్య ఎల్ఈడీ విద్యుద్దీపాలు, హరితహారం ఏర్పాటు చేయాలని చలసాని తదితరులు ఆమెకు విజ్ఞప్తి చేశారు. సీఆర్డీఏలో భాగమైన హనుమాన్‌జంక్షన్ అభివృద్ధికి తగిన ప్రయత్నాలు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

యూజీసీ వేతనాలు అమలు చేయాలి

మాచవరం (సీతారాంపురం): కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా విశ్వవిద్యాలయం, కళాశాల అధ్యాపకులకు సవరించిన 2016 యూజీసీ వేతనాలను అమలు చేయాలని ఐకాస ఆధ్వర్యంలో మంగళవారం మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ఎదుట అధ్యాపకులు నల్ల రిబ్బన్లు పెట్టుకొని 'బ్లాక్ డే' పాటించారు. ఆర్‌సీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఆంటోని, కార్యదర్శి కేవీనరసింహారావు, నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భర్త కోసం భార్య పోరాటం

అత్తింటి ఎదుట ధర్నా


అత్తింటి ఎదుట ధర్నాకు దిగిన నాగరాణి, పక్కనే కూర్చున్న కార్పొరేటర్ కనకదుర్గ

కేఎల్‌రావునగర్(చిట్టినగర్), న్యూస్‌టుడే: తొలి చూపులోనే ప్రేమలో పడ్డారు. ఒకరిని ఒకరు అర్థం చేసుకున్నారు. ప్రేమ పెళ్లి వరకు వెళ్లింది. పెద్దల దృష్టికి తీసుకెళ్లగా ఇద్దరికీ పెళ్లి చేశారు. ఏడేళ్ల పాటు అన్యోన్యంగా గడిపారు. కొద్ది కాలంగా వారిద్దరి మధ్య పొరపొచ్చాలు ఏర్పడ్డాయి. భర్తపై భార్యకు అనుమానం వచ్చింది. ఆ అనుమానం నిజమైంది. ఆ కాపురంలో చిచ్చు మొదలైంది. కాపురానికి వస్తే చంపేస్తానంటూ భర్త హెచ్చరించాడు. విడాకులు కావాలని కోర్టు నోటీసు పంపాడు. అవాక్కైన భార్య గత్యంతరం లేక అత్తింటి ముందే ధర్నాకు దిగింది. తనకు భర్త కావాలని కోరుతోంది. వివరాల్లోకి వెళితే.. విజయవాడ వన్‌టౌన్ పాలఫ్యాక్టరీ సమీపంలోని లంబాడీపేట అడ్డరోడ్డు అంబటి సముద్రాలవీధికి చెందిన దేవత్ అశోక్, నాగరాణి ప్రేమించి ఏడేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నారు. పెళ్లి చేసుకునే నాటికి నాగరాణి మైనర్. ఎనిమిదో తరగతి చదువుతోంది. వివాహం అనంతరం అత్త, బావ, తోటి కోడలుతో కలిసి ఉన్నారు. అశోక్ చిట్టినగర్ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో మీటరు రీడింగ్ తీసే ఉద్యోగం చేస్తున్నాడు. వివాహమై ఏడేళ్లు గడిచినా వారికి సంతానం కలగలేదు. దీంతో చక్కగా సాగుతున్న వారి కాపురంలో చిచ్చురగిలింది. మీటరు రీడింగ్ తీస్తున్న సమయంలో అశోక్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఇంటికి సక్రమంగా రాకపోవడం, తరచూ చరవాణిలో ఆమెతో మాట్లాడటంతో భార్యకు అనుమానం వచ్చింది. ఆ అనుమానం నిజమైంది. ఫలితంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. చివరకు అశోక్ ఆత్మహత్య చేసుకునే వరకు వెళ్లాడు. భార్యను కాపురానికి తీసుకురాకుండా వదిలేశాడు. 3 నెలలుగా నాగరాణి పుట్టింటిలోనే ఉంది. ఇటీవల ఆమెకు విడాకుల నోటీసు పంపాడు. అవాక్కైన భార్య కుల పంచాయితీ పెట్టించింది. తన భర్త తనకు కావాలని కోరింది. తాను చావమన్నా.. చస్తాను కానీ భార్యను మాత్రం కాపురానికి తీసుకువెళ్లనని కుల పెద్దలతో అశోక్ స్పష్టం చేశాడు. చేసేది లేక నాగరాణి మంగళవారం ఉదయం స్థానికులు, బంధువుల సహకారంతో అత్తింటి ఎదుట ధర్నాకు దిగింది. తనను కాపురానికి తీసుకు వెళ్లే వరకు కదిలేది లేదని భీష్మించింది. స్థానిక కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ ఆమె మద్దతు తెలిపారు. విషయం తెలుసుకున్న టూటౌన్ సీఐ దుర్గారావు ఇరువర్గాలను కూర్చొపెట్టి మాట్లాడారు. అశోక్ మాత్రం కాపురానికి ససేమిరా అన్నాడు. కార్పొరేటర్ తీవ్రంగా మందలించినా అతని తీరు మార్చుకోలేదు. ఆలోచించుకొని రెండు రోజుల్లో నిర్ణయం చెప్పాలని అవకాశం ఇచ్చారు.

ధార్మిక, విజ్ఞాన పరీక్షల విజేతలకు బహుమతుల ప్రదానం


ప్రశంసా పత్రాలతో విజేతలు

కృష్ణలంక: తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక, విజ్ఞాన పరీక్షల విజేతలకు సోమవారం బహుమతులను ప్రదానం చేశారు. సంస్థల ఆధ్వర్యంలో ఏటా 6, 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు ధర్మపరిచయ, ధర్మప్రవేశికల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈఏడాది నిర్వహించిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 30వేల మంది హాజరయ్యారన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ధర్మపరిచయ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో జి.అలేఖ్య, ఫరీదా బేగమ్, గాయత్రిలు నిలవగా, ధర్మప్రవేశిక విభాగంలో నిఖితారెడ్డి, పవన్‌కల్యాణ్, యశస్వినిలు నిలిచినట్లు చెప్పారు. విజేతలకు మంగళవారం విజయవాడలోని తితిదే కల్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులను అందజేశారు. యూత్ కోఆర్డినేటర్ ఎన్.శివాజీ, సీవీకే ప్రసాద్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆక్రమణ, దౌర్జన్యం కేసులో ఒకరి అరెస్టు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని మొగల్రాజపురం కొండప్రాంతంలోని స్థలాల ఆక్రమణ, స్థానికులపై దౌర్జన్యం చేసిన కేసులో విద్యాసాగర్ అనే వ్యక్తిని మాచవరం పోలీసులు మంగళవారం సాయంత్రం అరెస్టుచేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొరగంటి నాగమణి,ఆమె భర్త చంద్రమౌళీకుమార్‌లు మొగల్రాజపురం కొండప్రాంతంలో 100 చదరపు గజాల స్థలాన్ని ఇటీవల చదునుచేసుకుని ప్రస్తుతం ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఈ విషయం తెలిసి కార్పొరేటర్ భర్త తన అనుచరుడైన విద్యాసాగర్‌ను వారి వద్దకు పంపారు. తమకు రూ.2 లక్షలు ఇవ్వాల్సిందిగా విద్యాసాగర్ డిమాండ్ చేశాడు. అందుకు వారు నిరాకరించడంతో మరికొందరిని తీసుకెళ్లి వారిని తీవ్రంగా దుర్భాషలాడారు. ఆ స్థలం తనదేనంటూ కొత్తగా నిర్మిస్తున్న ఇంట్లోంచి వారిని బయటకు ఈడ్చుకొచ్చి బ్లేడుతో నాగమణిని గాయపర్చారు. ఆపై తమ స్థలంలో ఎలా కడతారంటూ ఇంటిని కూల్చేశారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వారు విచారించి విద్యాసాగర్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనలో కార్పొరేటర్ భర్త కూడా ఉన్నట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు లోతుగా విచారణ సాగిస్తున్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు అతను ఓ ప్రజాప్రతినిధిని ఆశ్రయించారని, ఫలితంగానే పోలీసులు అరెస్టు చేయలేదనే విమర్శలు వస్తున్నాయి.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు

మందుబాబులకు ట్రాఫిక్ పోలీసుల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలను నడిపిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏడీసీపీ నాగరాజు హెచ్చరించారు. మంగళవారం ఉదయం మహాత్మాగాంధీ రోడ్డులోని కె.ఎస్.వ్యాస్ ట్రాఫిక్ కాంప్లెక్సులో మద్యం తాగి పోలీసులకు పట్టుబడిన 83 మంది వాహనచోదకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ముందుగా న్యూరో సైకాలజిస్ట్ డాక్టర్ పామర్తి కృష్ణదాసు మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ చేశారు. మద్యం తాగి వాహనాలు నడపటం వల్ల వచ్చే అనర్థాలను సచిత్రరూపంలో వివరించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలున్నాయని తెలిపారు. క్రిమినల్ కేసుల్లో శిక్ష పడితే ఉద్యోగాలు కోల్పోవటం, రెండు రోజులకు మించి జైలుశిక్ష పడితే సస్పెండ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీలు, సీఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాఘవయ్య పార్కుకు కొత్త అందాలు


సుందరీకరణ ప్రారంభించి సెల్ఫీ దిగుతున్న మేయర్, కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని రాఘవయ్య పార్కులో రూ.30 లక్షల వ్యయంతో కొత్తగా అభివృద్ధి చేసిన వాటర్ ఫౌంటేన్ల విద్యుదీకరణ, సెల్ఫీపాయింట్లను మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ జె.నివాస్ తదితరులు స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు వీలుగా పార్కులను అందంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. వర్టికల్ గార్డెన్, సెల్ఫీపాయింట్‌ను అత్యాధునిక ఎల్ఈడీ దీపాలతో అమర్చామని తెలిపారు. రాజీవ్‌గాంధీ పార్కులో కూడా మరిన్ని అందాలు తీర్చిదిద్ది సందర్శకులను ఆకర్షించేందుకు అనువైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కార్పొరేషన్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ల బాహాబాహీ

రూ.లక్ష తీసుకున్నారంటూ ఓ అధికారిపై ఆరోపణ

విజయవాడనగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్య విభాగంలో పనిచేసే ఇద్దరు ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బాహాబాహీకి దిగారు. ఒకరినొకరు తీవ్రంగా దుర్భాషలాడుకుంటూ నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో దాదాపు గంటపాటు నానా యాగీ చేశారు. తమకు అనుకూలమైన ప్రాంతంలో పోస్టింగ్ ఇచ్చేందుకు ఒక అధికారికి రూ.లక్ష ఇచ్చినట్లు ఒకనే. తన పోస్టింగ్‌కే ఎసరు పెడ్తావా అంటూ మరొకరు దుర్భాషలాడుకుంటూ ఒకరిపై ఒకరు దాడికి దిగారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. నగరపాలక సంస్థలో కాంటింజెంట్ వర్కరుగా ఉన్న రామ్మోహనరావు కొంత కాలంగా జక్కంపూడికాలనీ ప్రాంతంలో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు ప్రతాప్‌కుమార్ అనే మరో వర్కరు మలేరియా విభాగంలో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అయితే రామ్మోహనరావు తనను జక్కంపూడి ప్రాంతం నుంచి వ్యాపార కూడలి ప్రాంతంగానీ, మరోముఖ్యమైన ప్రాంతానికి గానీ మార్చాలంటూ సంబంధిత చీఫ్‌మెడికల్ అధికారి గోపినాయక్‌ను కొంతకాలంగా కోరుతున్నారు. ఈమేరకు ఇటీవల దరఖాస్తు కూడా చేసుకున్నాడు. ముఖ్యమైన ప్రాంతాలు, వ్యాపార ప్రాంతాలకు ప్రస్తుతం మార్చడం(బదిలీ) కుదరదని చీఫ్‌మెడికల్ అధికారి ఆయనకు సూచించినట్లు చెపుతున్నారు. తాను మరలా ఆదేశాలిచ్చేవరకు తాత్కాలికంగా మలేరియా విభాగంలో ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టరుగా పనిచేయాలని సూచిస్తూ.. అందుకు సంబంధించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటుండంతో అదే మలేరియా విభాగంలో పనిచేస్తున్న ప్రతాప్‌కుమార్‌కు విషయం తెలిసింది. తన స్థానంలో రామ్మోహన్‌ను బదిలీపై వస్తున్నట్లు తెలిసి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయాడు. ఈ స్థితిలో రోజువారీ నివేదికలు సమర్పించేందుకు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చిన ఇద్దరూ ఎదురెదురుగా తారాసపడ్డారు. దీంతో వారిలో ఆగ్రహం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. అధికారులకు సొమ్ములిచ్చి తనకు ఎసరుపెడ్తావా అంటూ ఒకరు.. నేను కష్టపడి పోస్టింగ్ తెచ్చుకుంటుంటే మధ్యలో నువ్వెరు అంటూ మరొకరు తీవ్రంగా దూషించుకున్నారు. ఒకరినొకరు తోసుకున్నారు. అరుపులు కేకలతో పెద్దఎత్తున దుర్భాషలాడుకున్నారు. తాను ఒక అధికారికి రూ.లక్ష ఇచ్చానని ఒకరంటే, తాను ముందుగానే ఆయనకు సొమ్ములు ఇచ్చానంటూ మరొకరు పరస్పర ఆరోపణలు, విమర్శలతో నానా హంగామా సృష్టించారు. దాదాపు గంటపాటు నగరపాలక సంస్థ ప్రాంగణాన్ని వేడెక్కించారు. విషయం ఆలస్యంగా తెలుసుకున చీఫ్‌మెడికల్ అధికారి గోపినాయక్ వారిద్దరినీ తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. వారిని ఆయన ముందుగా మందలించినట్లు సమాచారం. అందుకు వారు ఎదురు తిరగడంతో ఆపై మెల్లగా సర్దిచెప్పి పంపినట్లు చెపుతున్నారు. ఓ అధికారికి రూ.లక్ష లంచంగా ఇచ్చి కోరుకున్న ప్రాంతానికి బదిలీచేయించుకునేందుకు యత్నించిన విషయంలో సిబ్బంది ఆరోపణలు చేసుకున్న ఘటన నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో చర్చనీయాంశమైంది.

వాహనాల దారి మళ్లింపుపై పునఃపరిశీలించండి: మేయర్

విజయవాడనగరపాలక సంస్థ,న్యూస్‌టుడే: వచ్చే నెల 21 నుంచి 30వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీపురం వైపు వెళ్లే వాహనాలను విద్యాధరపురం హెడ్‌వాటర్ వర్క్స్ ప్రాంతం పక్కనుంచి దారి మళ్లించేలా తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంను నగరపాలక సంస్థ మేయర్ కోనేరు శ్రీధర్ కోరారు. మంగళవారం మేయర్‌ను కలెక్టర్ కలిశారు. ఆయా ప్రాంతంవైపు వాహనాల మళ్లింపు ప్రతిపాదనతో నీటిపైపులైన్లు పాడైపోయి నగరంలో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగే ప్రమాదం ఉందని మేయర్ వివరించారు. విద్యాధరపురం హెడ్‌వాటర్ వర్క్సప్రాంతం నుంచి నగరం మొత్తానికి రక్షితనీటిని సరఫరా అవుతున్నందున ఏమాత్రం పైపులు ధ్వంసమైనా పెద్దఎత్తున సమస్య ఉత్పన్నం అవుతుందని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పరిశీలించాలని విన్నవించారు. తన సూచనలకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పరిశీలించేందుకు అనువైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు మేయర్ వెల్లడించారు.

రుణాల మంజూరుకు అర్హుల ఎంపిక తేదీల మార్పు

విజయవాడ నగరపాలక సంస్థ,న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాల కింద అర్హుల ఎంపిక తేదీల్లో స్వల్పంగా మార్పులు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ప్రకటించిన తేదీకి బదులుగా ఈ నెల 24, 28, 29 తేదీల్లో వరుసగా సర్కిల్-1 పరిధిలోని గాంధీజీ మున్సిపల్ స్కూలు,ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపికలు జరుగుతాయని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన యువత గమనించి అర్హత పత్రాలతో హాజరు కావాలని కోరారు.

పదోతరగతి

సాంఘికశాస్త్రం

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^\circ4' – 37^\circ6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ7' – 97^\circ25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank
3) Muthoot Finance
4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August
4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices
3) recognized Stock Exchanges
4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts
4) Universities and Charitable Institutions
5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams
4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year
4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum
3) 8.50 % per annum 4) 4.50 % per annum
5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value
3) liability-to-value 4) loan-to-value
5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5%
3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016
3) 1 February 2014 4) 21 December 2015
5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore
2) Rs.5,000 crore 3) Rs.500 crore
4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	